RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 257 మంగళవారం, ఫిబ్రవరి 03 2026, పేజీలు - 8 వెల : 3/-




# హైదరాబాద్ టు బెంగళూరు ఇక కేవలం 2 గంటల్లోనే!



**హైదరాబాద్ :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య నిర్మించనున్న హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టుతో.. మూడు రాష్ట్రల మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం బాగా డెవలప్ అవుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు, ప్రాజెక్టులకు సంబంధించి కీలక విషయాలను అశ్వినీ వైష్ణవ్ మీడియాతో పంచుకున్నారు. ఈ 2026-27 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వేల కోసం ఏకంగా రూ.5,454 కోట్లు కేటాయించినట్లు వెల్లడిం చారు. ఈ హైస్పీడ్ రైళ్ల ప్రాజెక్టు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల రైల్వే అధికారులు, అన్ని రాష్ట్రాల మీడియాతో అశ్వినీ వైష్ణవ్ వర్చువల్ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో తాజాగా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు, ఆయా రాష్ట్రాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలను వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5454 కోట్లు రైల్వేలకు కేటాయించినట్లు తెలిపారు.హైదరాబాద్ నుంచి ప్రముఖ నగరాలైన చెన్నై, పుణె, బెంగళూరులకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని వెల్లడించారు. ఈ రైళ్లు అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కేవలం 2 గంటల్లోనే వెళ్లవచ్చని తెలిపారు. అదే హైదరాబాద్ నుంచి పుణెకు 1.55 గంటల్లోనే.. హైదరాబాద్ నుంచి చెన్నైకి 2.55 గంటల్లో వెళ్లొచ్చని తెలిపారు. ఈ హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై దూసుకెళ్తాయని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.ఇక బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు మార్గాల్లో హైస్పీడ్ డైమండ్ కారిడార్ ప్రాజెక్టును నిర్మించే ప్రతిపాదన ఉన్నట్లు వెల్లడించారు. మరోవైపు.. కర్ణాటక రాష్ట్రానికి రూ. 7,748 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో మొత్తం రూ. 52,950 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.

ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.10,134 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం రూ. 92,649 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు. చెన్నై-హైదరాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్.. ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటికే ఏపీ 100 శాతం ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు కలిగిన రాష్ట్రంగా నిలిచిందని స్పష్టం చేశారు.అదే సమయంలో ఈ బడ్జెట్‌లో తమిళనాడుకు రూ.7,611 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. దక్షిణ భారత నగరాలను కలిపే హైదరాబాద్-చెన్నై, చెన్నై-

# కేంద్ర బడ్జెట్‌పై తుమ్మల ఫైర్
## తెలంగాణకు తీరని అన్యాయం



**హైదరాబాద్ :** తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర బడ్జెట్--2026పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా మన రైతన్నలకు ఎంతో అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్న కోట్లాది మంది ఆశలపై కేంద్రం నీళ్లు చల్లిందని, రాష్ట్రం చేసిన విజ్ఞప్తులను పూర్తిగా పక్కన పెట్టేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల పరిస్థితిపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాల నుండి వచ్చే నూనెలపై దిగుమతి సుంకం పెంచాలని మనం ఎన్నిసార్లు అడిగినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. దీనివల్ల మన దేశీయ రైతులకు నష్టం జరుగుతుందని, విదేశీ దిగుమతులకే కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. అలాగే, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పసుపు బోర్డుకు నిధులు కేటాయించకపోవడం, పసుపును విలువైన పంటగా గుర్తించకపోవడం మన పసుపు రైతులకు పెద్ద దెబ్బ అని ఆయన పేర్కొన్నారు.కొబ్బరి సాగు చేసే రైతుల కోసం కోకనట్ బోర్డు ఏర్పాటు చేస్తామన్న హామీ కూడా ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించలేదని మంత్రి గుర్తు చేశారు. మరోవైపు ఎరువుల ధరలు పెరిగే అవకాశం ఉండటం రైతులకు మరింత భారంగా మారనుందని ఆయన ఆందోళన చెందారు. సాగు ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నా, వాటిని తగ్గించే ఒక్క నిర్ణయం కూడా ఈ బడ్జెట్‌లో లేకపోవడం గమనార్హం.అన్నిటికంటే ముఖ్యంగా, రైతులకు భరోసా ఇచ్చే కనీస మద్దతు ధర (మీస్రా) కు చట్టబద్ధమైన హక్కు కల్పించడంలో కేంద్రం మరోసారి విఫలమైందని తుమ్మల అన్నారు. ధరల స్థిరీకరణ కోసం ఎలాంటి నిధులు ఇవ్వలేదని, రైతు ఆదాయం రెట్టింపు చేస్తామన్న మాటలు కేవలం పేపర్లకే పరిమితమయ్యాయని విమర్శించారు. కేవలం టెక్నాలజీ,ాూ× గురించి మాట్లాడితే సరిపోదని, రైతుకు కావాల్సింది పంటకు సరైన ధర మరియు మార్కెట్ భరోసా అని ఆయన స్పష్టం చేశారు. మొత్తానికి ఈ బడ్జెట్ తెలంగాణ రైతాంగానికి తీరని నిరాశను మిగిల్చిందని ఆయన తేల్చి చెప్పారు.

# తాడిచర్ల-1 బొగ్గు గనిని తెలంగాణకే కేటాయించాం



**హైదరాబాద్ :** తెలంగాణలోని తాడిచర్ల-1 బొగ్గు గని కేటాయింపులపై నెలకొన్న సందిగ్ధతకు కేంద్ర ప్రభుత్వం తెరదించింది. ఈ గనిని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి రాజ్యసభలో అధికారికంగా ప్రకటించారు. 2015 ఆగస్టు 31వ తేదీనే ఈ కేటాయింపులు జరిగాయని, ఇందులో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు.బొగ్గు గనుల కేటాయింపు ప్రక్రియలో వచ్చిన మార్పుల గురించి వివరిస్తూ.. 2019లో ఒక ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం 2020 జూన్ నుండి కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. సాధారణంగా వ్యాపార అవసరాల కోసం ఉపయోగించే బొగ్గు గనులను కేవలం వేలం ద్వారానే కేటాయించాలని ఆ కమిటీ సూచించిందని చెప్పారు. అయితే, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నేరుగా కేటాయింపులు చేసే అధికారం ఉంటుందని ఆయన వెల్లడించారు. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు మంత్రి కిషన్ రెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఇదే సందర్భంలో తాడిచర్ల-2 గని గురించి కూడా ఆయన కీలక సమాచారం అందించారు. తాడిచర్ల-1 తెలంగాణకు కేటాయించినప్పటికీ, తాడిచర్ల-2 బొగ్గు గనిని మాత్రం ఇప్పటివరకు ఎవరికీ కేటాయించలేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టులకు బొగ్గు సరఫరా విషయంలో కొంత స్పష్టత వచ్చినట్లయింది.

# సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు



**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ విచారణ పూర్తి కాకముందే.. అది అక్రమం అని సజ్జనార్ ప్రకటించడం చట్ట విరుద్ధం అని బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సీపీ, సిట్ చీఫ్ అయిన సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. పోలీసుల పని దర్యాప్తు మాత్రమేనని, తీర్పులు ఇవ్వడం కాదని హరీష్ రావు హితవు పలికారు .ఫోన్ ట్యాపింగ్ అక్రమమా, సక్రమమా అనేది న్యాయస్థానం నిర్ణయిస్తు ందని, ముందే తీర్పు ఇచ్చే అధికారం సిట్ చీఫ్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు సిట్ చీఫ్ హోదాలో ఉన్న సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను కనీసం ప్రతిపక్ష నేతగా కూడా సజ్జనార్ గుర్తించడం లేదన్నారు. సిట్ చీఫ్ రాజకీయ ప్రకటనలు చేస్తున్నారని, అలాంటి పనులు చేయడం మానుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ రెండేళ్లలో ఏం చేసిందో చెప్పాలి



**హైదరాబాద్, ఫిబ్రవరి 02:** రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు.7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు బిగ్ షాక్
## - మాజీ మంత్రి ఎర్రబెల్లి సహా 33 మందిపై కేసు



**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు వెలుగు చూస్తున్నాయి. ఒకవైపు పార్టీలన్నీ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతుండగా, మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కూడా దూకుడుగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ఆదివారం కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసి విచారించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల మధ్య తెలంగాణ పోలీసులు బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహా మరో 33 మందిపై కేసు నమోదు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టింది.అయితే పోలీసులు బీఆర్ఎస్ నేతలను అడ్డుకునే క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బీఆర్ఎస్ నేతలు పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలు తలెత్తాయి. తమ విధి నిర్వహణకు అడ్డు రావడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకు గాను పోలీసులు బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేశారు.ముఖ్యంగా పోలీసులతో వాగ్వాదానికి దిగిన నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు మరో 33 మంది నేతలపై మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వీరిపై బీఎన్ఎస్ (దీచీూ) సెక్షన్లు 189(2), 223, 126(2), 132 తీ/ష 190 కింద అధికారులు కేసులు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అమల్లో ఉన్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించి, ముందస్తు అనుమతి లేకుండా నిరసనలు చేపట్టినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో మరియు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తీవ్ర ఉత్కంఠను రేకెత్తించింది.

## మీరు దర్యాప్తు బృందానికి చీఫ్ అనే సంగతి
# గుర్తుచేసుకోండి
### - సిట్ చీఫ్ సజ్జనార్‌కు కేటీఆర్ హితవు



**హైదరాబాద్ :** చట్టవిరుద్ధమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రశ్నించడం ముగిసింది' అని ఆదివారం రాత్రి సిట్ చీఫ్ సజ్జనార్ ప్రకటించడం వివాదాస్పదం అయ్యింది. సజ్జనార్ తీరును ఇప్పటికే మాజీ మంత్రి హరీష్‌రావు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సజ్జనార్ ప్రకటనపై అభ్యంతరం వ్యక్తంచేశారు.'కమిషనర్‌గారూ (సజ్జనార్‌ను ఉద్దేశించి) మీరే న్యాయమూర్తిగా, జ్యూరీగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లుగా కనబడుతున్నారు. దయచేసి మీరు దర్యాప్తు బృందానికి చైర్మన్‌గా ఉన్నారనే విషయాన్ని గుర్తుచేసుకోండి. ఫోన్ ట్యాపింగ్ కేసు చట్టవిరుద్ధమా, చట్టబద్ధమా..? అనేది చట్టపరంగా కోర్టు ద్వారా నిరూపణ కావాల్సి ఉంది' అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు.'ఇలాంటి తీవ్ర అభ్యంతరకరమైన ప్రకటనలను గౌరవ కోర్టులు పరిగణలోకి తీసుకుంటాయని, అందుకు తగిన చర్యలు తీసుకుంటాయని నేను ఆశిస్తున్నా' అంటూ ముగించారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు కేసీఆర్‌ను ఆదివారం నందినగర్‌లోని ఆయన నివాసంలో ఐదు గంటలపాటు విచారించారు. విచారణ ముగిసిన అనంతరం ప్రకటన చేస్తూ సజ్జనార్.. 'ఇల్లీగల్ ఫోన్ ట్యాపింగ్ కేసు' అని వ్యాఖ్యానించారు.

## వైసీపీ చర్యలపై అప్రమత్తంగా ఉండండి
# సీనియర్ మంత్రుల హెచ్చరిక



**అమరావతి, ఫిబ్రవరి 2:** కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలతో టీడీపీ సీనియర్ నేతలు మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వైసీపీ కవ్వింపు చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని వైసీపీ(జ్రూ) ప్లాన్ చేస్తోందని.. అందుకే ఆ పార్టీ నేతలు బూతు పురాణం ఎంచుకున్నారని మంత్రులు తెలిపారు. వారి ట్రాప్‌లో పడొద్దని టీడీపీ నేతలకు సూచించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలంతా వైసీపీని చీదరించుకుంటున్నారన్నారు. 20 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని.. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వారు తెలిపారు.ఇటీవల కాలంలో వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారని సీనియర్ మంత్రులు తెలిపారు. రెండు రోజులుగా జరిగిన సంఘటనపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వైసీపీ ఇలా చేయడం వల్లే 2024లో ప్రజలు వారికి అధికారం లేకుండా చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో బీజేపీ నాయకులు మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు.



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా మేడ్చల్ నియోజకవర్గంలో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ 2వ వార్డు పోతారంలో బీజేపీ అభ్యర్థి ప్రియాంక శ్రీకాంత్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగంగా నాగారం డివిజన్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు. ప్రతి మున్సిపాలిటీ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగరవేయాలని, అందుకు ప్రతి కార్యకర్త మరియు పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పాటుపడుతానని మాజీ చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు. మేడ్చల్ ఎంపీ ఈటెల రాజేందర్ మనకు అండగా ఉన్నాడు మున్సిపాలిటీ లో బీజేపీ పార్టీ కౌన్సిలర్లను గెలిపిస్తే అభివృద్ధి కి సులభతరమవుతుంది అని చంద్రారెడ్డి ప్రచారం లో తెలిపారు.

## కుటుంబ కలహాలతో పేట్ బషీరాబాద్‌లో వివాహిత మహిళ మృతి



**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.** మేడ్చల్ జిల్లాలోని శామీర్పేట్ మండలం, దేవరయంజాల్ గ్రామానికి చెందిన తేజవత్ బూబా (వయసు 36) అనే వివాహిత మహిళ, తన భర్త తేజవత్ శ్రీనుతో సంసార జీవితంలో ఎదురైన కుటుంబ కలహాలను దృష్టిలో ఉంచుకొని, 01-02-2026 సాయంత్రం 07:30 గంటలకు తన నివాస గృహంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె నివాస స్థలం సేవలాల్ తండా, దేవరయంజాల్ గ్రామంలో ఉంది. కాగా ఈ ఘటనకు సంబంధించి, 02-02-2026 నాడు బాధితుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, ఆత్మహత్యకు కారణం కుటుంబంలో జరిగిన కలహాలు అని పోలీసులు నిర్ధారించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు. అలాగే, సంఘటనకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి, తగిన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రతి క్షణం ప్రజల మధ్య

**- ప్రతి పని నాణ్యతతో ఉండాలి.... కప్పెరా సాయి కిరణ్ గౌడ్.**





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సోమవారం మల్లాపూర్ డివిజన్ లో ని భవాని నగర్ లో రోడ్డు నెంబర్ 3 .మరియు 15 లో నూతన సి సి కరోడ్డు కొరకు సందర్శించి న మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ డి ఈ మహేశ్వరీ, మరియు మనోహర్ జయంత్ నగ వినేష్ యాదవ్ మరియు కాలనీ వాసులు నిర్మల , బాబు భాయ్, ఉస్మాన్, అల్తాఫ్ , రాజు ముదిరాజ్, కాలనీ వాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీతంలో త్యాగరాజ ఆరాధన

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్- లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాజ ఆరాధన -- 2026 వేడుకలను సంగీత కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించి, ఆయనకు ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కర్ణాటక సంగీతాన్ని ఓపెన్ ఎలక్టివ్ గా, మైనర్ ప్రోగ్రామ్ గా ఎంపిక చేసుకున్న విద్యార్థులు త్యాగరాజ కీర్తనలను హృద్యంగా ఆలపించారు. వారికి వయోలిన్ పై మహావాది వాసు, మృదంగంపై ఎం.చంద్రకాంత్ సహకారం అందించగా, వారి సహకారం ప్రదర్శన ఆధ్యాత్మిక లోతును, సంగీతంపై శ్రద్ధను పెంచాయి.తొలుత ఈ ప్రదర్శన ఆనందు మురళి, మృదు రవళిల 'ఎందరో మహానుభావులు..'తో ఆరంభమై, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆ తరువాత మృదు రవళి ఒంటరిగా 'నమో నమో రాఘవ', 'మనవ్యాలకించర..', 'బాల కనక మయా..', ఆ తరువాత చారుకేశి రాగం, అంతకు మించి ఆలాపన, తాళం, పల్లవిల మేళవిందు, వాద్య సహకార జుగల్ బందీతో అలరించారు. 'ఆడమోదిగలడే..', 'హరిదాసులు వెడలె ముచ్చటకని..' వంటి చక్కని పాటలతో ప్రేక్షకులను మైమరించారు. ఇక విద్యార్థులు 'రామా కోదండ రామా.. కళ్యాణ రామా..', గంధము పూయరుగా.. పన్నీరు గంధము పూయరుగా..' ప్రదర్శనలు ప్రేక్షకుల మన్ననలను చూరగొని, కరతాళ ధ్వనులతో వేదిక మార్మోగింది. ఈ ప్రదర్శనలు త్యాగరాజ కవి యొక్క ఆధ్యాత్మిక లోతును, సంగీత వారసత్వాన్ని అద్భుతంగా ఆవిష్కరించాయి.శాస్త్రీయ సంగీతం, నృత్యం, సంప్రదాయాన్ని మేళవించి, నిర్వహించిన ఈ ఆరాధన సుసంపన్నమైన సాంస్కృతిక అనుభవాన్ని అందించడమే గాక, మనదేశ గొప్ప కళాత్మక వారసత్వాన్ని కాపాడటానికి గీతం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది.లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై.లలితా సింధూరి పర్యవేక్షణలో, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆనందు మురళి, దర్భా మృదురవళి ఈ ఆరాధనా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.





## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**
సోమవారం 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి పద్మనగర్ ఫేస్-1 లో సుమారు 4.50 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన



సీసీ కెమెరాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాలనీవాసులకు మౌలిక వసతుల కల్పనతో పాటు వారి భద్రతకై అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటుకు కృషి చేసిన సంక్షేమ సంఘం సభ్యులకు నా అభినందనలు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా కాలనీ మొత్తం నిఘా నీడలో ఉంటుందని అన్నారు. సంక్షేమ సంఘం సభ్యులకు కాలనీవాసులు మద్దతుగా నిలుస్తూ ఐకమత్యంగా ఉంటే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, ఎస్సై ఏ. వినోద్ కుమార్, వాటర్ వర్క్స్ ఏఈ రవి, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు సభ్యులు ముత్యాలు, శివనాగిరెడ్డి జయసింహారెడ్డి, కాసింపిరా, సభ్యులు సత్యం, వేణు, కృష్ణారావు, మోహన్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సందీప్ రెడ్డి, వినోద్ సింగ్, సుబ్బారా వు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, చంద్రమౌళి, బొంబాయి శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, నరసింహారెడ్డి చంద్ర, భాస్కర్ చారి, రాజు, వినోద్, సుధాకర్, శివ మరియు కాలనీ మెంబెర్స్ విజయ, సాంబశివరావు, వినోద్ కుమార్, సుధాకర్, గురుబ్రహ్మం, శంకరయ్య, సంజీవరెడ్డి, రామారావు, మూర్తి, వెంకట్ రావు, సూర్యనారాయణ,రమణయ్య, శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీనాథ్, కళ్ళెం శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, దుర్గా రావు, కెపి.వినయ్, రమణా రెడ్డి, ఎండి.నజీర్, అజయ్, మహేష్, ఖలీల్, మధుకర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, జయం చారి, రమేష్, అజయ్, ఆంజనేయులు, బొంబాయి శ్రీను, శివా, శ్రీధర్ రెడ్డి, కిరణ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల మందలింపుతో ఇంటి నుంచి వెళ్లిన ఇద్దరు చిన్నారులు

**- సీసీ కెమెరాల సాయంతో తెల్లవారుజామునే సురక్షితంగా గుర్తింపు**

**- ఎస్సై నాయుడు, కానిస్టేబుల్ నరేష్ ను అభినందించిన సీఐ మల్లేష్**

**జీడిమెట్ల, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
.జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఘటన తీవ్ర ఆందోళనకు దారి తీసింది. రాత్రి 12.30 గంటల ప్రాంతంలో నరేష్ అనే వ్యక్తి తన ఇద్దరు చిన్నారులు (ఒక అబ్బాయి, ఒక అమ్మాయి) కనిపించడం లేదని జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఎలాంటి ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నరేష్ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ రాత్రంతా అప్రమత్తంగా వ్యవహరించారు. చిన్నారుల కదలికలను గమనించి వారి




ప్రయాణ మార్గాన్ని గుర్తించారు. పోలీసుల చాకచక్యమైన చర్యల ఫలితంగా సోమవారం తెల్లవారుజామున ఇద్దరు చిన్నారులను సురక్షితంగా గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లలు క్షేమంగా తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం సీఐ గడ్డం మల్లేష్ చేపట్టిన విచారణలో, చదువుపై శ్రద్ధ చూపడం లేదని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపానికి గురైన చిన్నారులు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు వెల్లడైంది. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు. చిన్నారులను మందలించే సమయంలో వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకుని, ప్రేమతో ఓర్పుగా మాట్లాడాలని సూచించారు.చిన్న వయస్సులో పిల్లలు తప్పుడు నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా వ్యవ హరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కేసును వేగంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించిన ఎస్సై నాయుడు, కానిస్టేబుల్ నరేష్‌లను స్థానికులు, ఉన్నతాధికారులు అభినందించారు.

## ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజబొల్లారం తాండ గ్రామంలో ఉన్న వివాల కంపెనీ వ్యర్థ జలాలు




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజబొల్లారం తాండ గ్రామంలో ఉన్న వివాల కంపెనీ వ్యర్థ జలాలు యదేచ్ఛగా ఆర్ అండ్ బీ రోడ్డు పై కి విడుదల చేస్తున్నారు.కాగా వివాల బేవరేజస్ కంపెనీ పేరుతో గత కొన్ని ఏండ్లుగా మంచినీటి సరఫరా చేసే కంపెనీని ఇక్కడ నిర్వహిస్తున్నారు.కాగా ఇక్కడ మంచి నీటిని ఫిల్టర్ చేసిన తర్వాత మిగిలిన వ్యర్థ జలాలను కంపెనీ నిర్వాహకులు యదేచ్ఛగా



రోడ్డుపైకి వదులుతున్నారు. పెద్ద పైప్ లైన్ ను ఏర్పాటు చేసి వ్యర్థ జలాలు రోడ్డు పై విడుదల చేస్తున్నారు.ప్రయివేటు కంపెనీ వ్యర్థ జలాలను యదేచ్ఛగా రోడ్డు పైకి వదులుతున్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు చూసి చూడకుండా వ్యవహరించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ చెక్ పోస్ట్ నుండి మజీద్ పూర్ వెళ్లే దారిలో ఆర్ అండ్ బీ రోడ్డు పై వ్యర్థ జలాలను వదిలి పెడుతున్న సదరు కంపెనీ నిర్వాకులపై ఆర్ అండ్ బీ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.మున్సిపాలిటీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిం చడం వల్లే యదేచ్ఛగా వివాల కంపెనీ నిర్వాహకులు వ్యర్థ జలాలు ఆర్ అండ్ బీ రోడ్డు పై విడుదల చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా మున్సిపల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు వెంటనే స్పందించి సదరు కంపెనీ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయింపు

**రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయింపు పోటీ చేయు అభ్యర్థుల జాబితా ఫారం 7 ద్వారా ప్రకటించబడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)
సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రకటన ఎన్నికల గుర్తుల కేటాయింపు పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ పూర్తయిన వెంటనే రేపు మధ్యాహ్నం మూడు గంటల వరకుప్రదర్శించవలసి పోటీ చేయు అభ్యర్థులకు గుర్తుల కేటాయింపుకై ఫారం -7 లు ఉపయోగించాలన్నారు. ఉపసంహరణ నోటీస్ ఫారం 5 ను అభ్యర్థి స్వయంగా గాని అభ్యర్థి గాని అభ్యర్థి సంతకంతో కూడిన అభ్యర్థి వ్రాతపూర్వకంగా అనువదించబడిన ప్రతిపాదకుడు లేదా ఎన్నికల ఏజెంట్ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి అభ్యర్థి గాని అభ్యర్థిచే రాతపూర్వకంగా అనుమతించబడినటువంటి ప్రతిపాదనను ఎన్నికల ఏజెంట్ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని చెప్పారు అభ్యర్థి యొక్క అభ్యర్థిత్వం ఉపసంహరణ నోటీస్ సరి అయినదని అభ్యర్థి గుర్తింపు పట్ల ఆర్వో సంతృప్తి చెందినట్లయితే అట్టి అభ్యర్థి యొక్క ఉపసంహరణ నోటీసు పరిగణలోకి తీసుకోబడుతుందని వెల్లడించారు. ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి మున్సిపాలిటీకి సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# క్యాట్ లెవల్--2 ఫలితాల్లో ప్రభంజనం శ్రీ చైతన్య పాఠశాల, కొంపల్లి--1 సిబియస్ఇ బ్రాంచ్ విద్యార్థుల సత్తా



మేడల్ వాస్తవ తెలంగాణ. మేడ్చల్ జిల్లా పరిధిలోని గుండ్లపోచంపల్లిలో గల శ్రీ చైతన్య పాఠశాల -- కొంపల్లి--1 సిబియస్ఇ బ్రాంచ్ విద్యార్థులు క్యాట్ ఒలింపియాడ్ లెవల్--2 ఫలితాల్లో ఘన విజయం సాధించారు. డిసెంబర్ 2025లో నిర్వహించిన జాతీయస్థాయి క్యాట్ లెవల్--2 పరీక్షల్లో ఈ పాఠశాలకు చెందిన 195 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కొంపల్లి--1 ఏజీఎం శ్రీ జి.వి. రమణారావు తెలిపారు.క్యాట్ లెవల్--2లో ప్రతిభ చూపిన విద్యార్థులు నగదు బహుమతులు కూడా గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విజేత విద్యార్థులకు నగదు బహుమతులు, బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, "ఎలాంటి పోటీ పరీక్షలైనప్పటికీ శ్రీ చైతన్య విద్యార్థులు ముందుంటారని చెప్పేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. విద్యార్థుల్లో పోటీ తత్వం, క్రమశిక్షణ, కఠిన శ్రమకు ఇవి సాక్ష్యంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు.అభినందన సభలో శ్రీ చైతన్య పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సీమ గారు, ఏజీఎం శ్రీ జి.వి. రమణారావు, కోఆర్డినేటర్లు శ్రీ జె. రవికుమార్, శ్రీ శోమేశ్వర రావు, ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి, డీన్, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ఘనంగా అభినందించారు.జాతీయస్థాయి ఒలింపియాడ్‌లో ఈ విజయం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# హైడ్రా కాపాడిన 4 పార్కుల్లో మౌలిక వసతులు కల్పించాలి

**- ఆకుల సతీష్**

నిజాంపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.
నిజాంపేట్ సర్కిల్ పరిధిలో బృందావన్ కాలనీ పార్క్, కేజీఎం కాలనీ పార్కులు మరియు విఎన్ఆర్ కాలనీ పార్కులు కబ్జాలకు గురైతే, కాలనీ వాసులతో కలిసి మేము పూర్తి ఆధారాలతో హైడ్రాకు ఫిర్యాదు చేయగా, హైడ్రా పార్కును కాపాడడమే కాకుండా ఫెన్సింగ్ వేసి రక్షించింది. ప్రస్తుత నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్ షబీర్ అలీ ఈ 4 పార్కుల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని ఫిర్యాదు చేసినా, కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహించడమే కాకుండా కబ్జాదారులకి మరొకసారి ఆక్రమించుకోవడానికి సహకరిస్తున్నట్టుగానే కనిపిస్తుందని నాలుగు పార్కుల్లో మౌలిక వసతులు కల్పించాలని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా, వారు తక్షణమే సమస్య పై పూర్తిస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, కె జి ఎం కాలనీ పార్కులు (2 పార్కులు, 2000 చ.యార్డులు) బాచుపల్లి కేజీ ఎం కాలనీ లేఔట్ నందు రెండు వేల గజాల రెండు పార్క్ స్థలాలు ఉన్న 2022లో కబ్జాకు గురైనా కమిషనర్ కు కలెక్టర్కు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం. కానీ 2025లో హైడ్రాకు ఫిర్యాదు మేరకు పార్కుల్లో ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసిన డిప్యూటీ కమిషనర్ సౌకర్యాలు కల్పించడం లేదు. లిబృందావన్ కాలనీ పార్క్ (20 గుంటలు)లికలెక్టర్ 2020లోంఎ అశీ93 లో 20 గుంటల ప్రభుత్వ భూమిని పార్కుగా తీర్చిదిద్దండి అని మున్సిపల్ కార్పొరేషన్ ఉత్తర్వులు ఇచ్చిన అభివృద్ధి చేయకపోవడం వల్ల 2025లో కబ్జాకు గురైనా, పలు ఫిర్యాదుల మేరకు హైడ్రా ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసింది కానీ డిప్యూటీ కమిషనర్ ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన మౌలిక వసతులు కల్పించకపోవడశీ.వి ఎన్ ఆర్ పార్క్ (3 ఎకరాలు) ప్రగతి నగర్ గ్రామపంచాయతీ నిధులతో కాకుండా,



?2 కోట్ల నిధులతో పార్కు, నర్సరీగా అభివృద్ధి చేయగా నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 2023లో కబ్జాకు గురై, హైడ్రా ఆక్రమణలు తొలగించింది కానీ డిప్యూటీ కమిషనర్ చర్యలు తీసుకోవడం లేదు.తీసుకోవాల్సిన చర్యలు గురించి..-
పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయించండి
- జీజదీలతో చదును చేసి, మొక్కలు నాటి, బెంచీలు ఏర్పాటు చేయండి
- మౌలిక సౌకర్యాలు కల్పించి, పార్కులను నిర్వహించండి
- ఆక్రమణదారులపై, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలి అని

కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ జాకు వినతిపత్రం ఇచ్చి వివరించగా, తక్షణమే పార్కు స్థలాలను పరిశీలించి, మౌలిక వసతులు మరియు అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులకు మౌలికంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.. కార్యక్రమంలో జయశంకర్ గౌడ్, అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, పిబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముండ్ల పొదలు తొలగింపు



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుందనీ సర్పంచ్ ప్యాట సరిత మహేష్ ముండ్ల పొదలను తొలగిస్తున్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట సర్పంచ్ ప్యాట సరిత మహేష్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రామంలో వివిధ కార్యక్రమాలు చేస్తూ గ్రామ ప్రజల చేత ప్రశంసలు పొందుతున్నారు. అందులో భాగంగా సోమవారం గ్రామానికి వచ్చే ప్రధాన రహదారికి ఇబ్బందిగా ఉన్న ప్రదేశాలలో ముండ్ల పొదలను జెసిబి ద్వారా తొలగించడం జరిగింది. ఆ ప్రదేశాలలో మూలమలుపు ఉండడం వల్ల వాహనదారులకు ఇబ్బందికరంగా ఉండడంతో వాటిని తొలగించడం జరిగిందని సర్పంచ్ ప్యాట సరిత మహేష్ తెలిపారు. ముండ్ల పొదలను తొలగించడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ వజ్జే పెంటయ్య, నరసింహారెడ్డి, చంద్రారెడ్డి, ఆంజనేయులు, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఓ వరం మందుముల పరమేశ్వర్‌రెడ్డి

కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా
రామ్ కుమార్ 60 వేలు
సుజాత 60 వేలు
సురేందర్ రావు 60 వేలు
బండారి బిక్షపతి 60 వేలు
లీనో 60 వేలు



మారతమ్మ 26 వేలు
రామగిరి తిరుమల ?28వేలు
చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో , రమంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, కృష్ణా రెడ్డి , ఈగ అంజయ్య ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్,ఆకిటి ఆగం రెడ్డి వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అరుణ్ పటేల్, లూకాస్,మహేంద్ర ముదిరాజ్, సాగ శ్రీధర్, నవీన్ యాదవ్, గోవింద్ కుమార్, సుధాకర్, డేవిడ్,బుల్లెట్ అశోక్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# దశ దిన కర్మ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు



కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ ముదిరాజ్ సంఘం యువత ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన రాజు ముదిరాజ్ అమ్మమ్మ దశదినకర్మలో కుషాయిగూడ ముదిరాజ్ సంఘం పెద్దలు , అధ్యక్షులు నాగరాజ్ మరియు, ప్రధాన కార్యదర్శి గడ్డాల పాండు మరియు బోళ్ళ శ్రీనివాస్, దాసరి కనకయ్య, రాములు, సిద్దు మరియు చక్రిపురం కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# డా. ఏ.ఎస్. రావు నగర్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని కలిసినా కాలనీ ప్రతినిధులు, సోమశేఖర్ రెడ్డి.





కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సోమవారం రోజు డా. ఏ.ఎస్. రావు నగర్ కాలనీకి చెందిన కొందరు నివాసులు, స్థానిక ప్రముఖ నాయకులు సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక శాసన సభ్యులు లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని క్రింది ముఖ్య సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. హుడా పార్క్ సమీపంలో ప్రజా అవసరాల కోసం టాయిలెట్ల నిర్మాణానికి జీహెచ్ఎంసీ ద్వారా స్థలం కేటాయించుట. డా. ఏ.ఎస్. రావు నగర్ ప్రవేశ ద్వారం--4 వద్ద పాదచారులు మరియు వాహనాల కదలికకు అనుకూలంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుట. ట్రాఫిక్ లైట్లు ఉన్న ప్రవేశ ద్వారం--3 జంక్షన్ వద్ద అన్ని వైపులా జీబ్రా లైన్లు మరియు స్టాప్ లైన్లు మార్కింగ్ చేయుట.
ఈ అంశాలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి, మొదటి సమస్యకు సంబంధించి వెంటనే డిప్యూటీ కమిషనర్ ని ఫోన్ ద్వారా సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఈ సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కాలనీ నివాసులను డిప్యూటీ కమిషనర్ కలవాలని తెలియజేశారు. మిగిలిన సమస్యల విషయమై సంబంధిత అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి, తగిన పరిష్కారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ నివాసులు, తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి, అలాగే ఈ సమావేశాన్ని సమన్వయం చేసిన శ్రీ సోమశేఖర్ రెడ్డి కి డా"ఏ ఎస్ రావు నాగర్ కాలనీ వాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# 11.90 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అక్రమంగా తరలిస్తున్న 11.90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాలు ప్రకారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ గ్రామ చౌరస్తా వద్ద నిర్వహించిన తనిఖీలలో శివంపెట్ మండలం పాంబండ గ్రామానికి చెందిన నింగ కృష్ణ ఆటోలో పీడీఎస్ తరలిస్తు పట్టుబడ్డాడు. బియ్యం తరలిస్తున్న వ్యక్తి పైన, తన ఓనర్ కైలాష్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన బియ్యం ను గోదాం కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# అనుచరుని అంతిమ యాత్రలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /.** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రధాన అనుచరుడు, వార్డు 2 రసూల్ పుర కు పార్టీ ఇంఛార్జ్ గా వ్యవహరిస్తూ ఎమ్మెల్యేకు చేదోడు వాదోడుగా ఉంటున్న అడ్ల శ్రీనివాస్ ఆదివారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.సోమవారం ఉదయం ఎమ్మెల్యే శ్రీగణేష్ తన అనుచరులు,పార్టీ నాయకులతో కలిసి శ్రీనివాస్ నివాసానికి వెళ్లి వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, శ్రీనివాస్ సతీమణి సుజాత, కుమారుడు అభిజిత్, కుమార్తెలు హిమజ, హిమవర్ష లను ఓదార్చి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు.అనంతరం శ్రీనివాస్ గారి అంతిమ యాత్రలో పాల్గొని వారి పాడెను స్వయంగా మోసి చివరిసారి కన్నీటి వీడ్కోలు పలికి వారి మరణం వ్యక్తిగతంగా తనకు తీరని లోటని అన్నారు.శ్రీనివాస్ గారి మరణంతో కంటోన్మెంట్ నియోజకవర్గం, తుకారాం గేట్ ప్రాంతాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ అంతిమ యాత్రలో కంటోన్మెంట్ నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు,వార్డు 2 కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రీనివాస్ గారికి అంతిమ వీడ్కోలు పలికారు.ం

## స్వదేశానికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ :** తెలంగాణ రైజింగ్ –2047 లో భాగంగా ప్రపంచంలోనే పేరెన్నికగన్న కంపెనీలు హాజరయ్యే దావోస్ అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో పాల్గొని తెలంగాణ పురోగమిస్తున్న తీరును, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అక్కడ పాల్గొన్న కంపెనీల ప్రతినిధులకు వివరించి అక్కడి నుండి అమెరికా వెళ్లి ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్ యూనివర్సిటీ లో 20 దేశాల నుండి 60 మంది ప్రముఖులు పాల్గొన్న 21 వ శతాబ్దంలో నాయకత్వం పై నిర్వహించిన ఎక్సిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం లో తరగతులకు హాజరై శిక్షణ పూర్తి చేసుకుని పట్టా అందుకున్న భారతదేశపు మొదటి ముఖ్యమంత్రి గా చరిత్రలో నిలిచిన నిత్య విద్యార్థి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నేటి తెల్లవారుజామున రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు

# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాలతో కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

## - పర్యటించినా మహేష్ గౌడ్

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్,/**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని బి అర్ ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరీ మహేష్ గౌడ్

వెంకట్ రెడ్డి నగర్, చిన్న చెర్లపల్లి ప్రాంతంలో నెమురి మహేష్ గౌడ్ పర్యటించి సమస్యలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారం తో పరిష్కరించేందుకు పని చేస్తామని మహేశ్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు..

.. డ్రైనేజీ సమస్యల పరిష్కారం

..అంతర్గత రహదారి (రోడ్డు) అభివృద్ధి

..ఓపెన్ జిమ్ ఏర్పాటు

లి పార్క్ అభివృద్ధి పనులను

పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో దప్పు గిరి బాబు, కాసుల అనంద్రజ్ గౌడ్,



రెడ్డి నాయక్, కోటేశ్ రెడ్డి, కడియాల అనిల్, వినయ్, రామ్, లోనాత్, శివ మరియు కాలనీ అధ్యక్షుడు రాగిరి నర్సింహ,శివా



రెడ్డి కృష్ణ ముత్యాలు మురళి ,పెంటేష్ ,మల్లేష్ ల పాల్గొన్నారు.

# బైక్ దొంగ అరెస్ట్ -- మూడు ద్విచక్ర వాహనాల రికవరీ

**మెదక్, రామాయంపేట పరిసరాల్లో పలు కేసుల్లో నిందితుడు**

**వాహనాల తనిఖీలో బైక్ దొంగ పట్టుబాటు**

**మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్**

**వాసవ తెలంగాణ న్యూస్ (ఆంజనేయులు )**

మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ద్విచక్ర వాహన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ కేసు వివరాలను వెల్లడించారు.నర్సిములు అనే వ్యక్తి పని నిమిత్తం మెదక్‌కు వచ్చి, ఆటో నగర్‌లోని వన దుర్గ భవాని వైన్స్ షాప్ ముందు తన ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేయగా, గుర్తు తెలియని వ్యక్తి బైక్‌ను దొంగిలించాడు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.సోమవారం బోధన్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో, ఒక వ్యక్తి ద్విచక్ర



వాహనంపై వస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి పట్టుకుని విచారించారు. విచారణలో అతని పేరు కమ్మరి రాములుగా గుర్తించినట్లు తెలిపారు.విచారణలో అతడు పలు ద్విచక్ర వాహనల దొంగతనలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతడు గతంలో కూడా మెదక్, రామాయంపేట పరిసర ప్రాంతాల్లో అనేక ద్విచక్ర వాహన దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చిన పాత నేరస్తుడని వెల్లడించారు. అతనిపై మెదక్ మరియు రామాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు ఆరు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుండి మొత్తం మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, నిందితుడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి టాపర్లకు రూ.2.2 కోట్ల నగదు బహుమతులు అదనపు కలెక్టర్ నగేష్

## - శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ నిర్ణయించిందని . అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రోత్సహిస్తూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు బహుమతుల ప్రధానం గోడపత్రికలను

అదనపు కలెక్టర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ ఏడాది (2026)లో ప్రభుత్వ పాఠశాలల నుంచి 10వ తరగతి బోర్డు పరీక్షలు రాసే విద్యార్థుల్లో టాపర్లకు రూ.2.2 కోట్ల నగదు బహుమతులను ప్రకటించిందని ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండో స్థానం వచ్చిన విద్యార్థికి రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్ కు రూ.2 లక్షల చొప్పున, ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.ఒక లక్ష చొప్పున, 612 మండలాల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి రూ.10 వేల నగదు అందజేయనున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన గోడ పత్రికను సోమవారం మెదక్ కలెక్టరేట్ లో డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మున్సిపల్



కమిషనర్స్ కలిసి, రత్నాకర్ శ్రీరామ్ బ్రాంచ్ మేనేజర్ మెదక్, జూనియర్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ శ్రీకాంత్ రవి కుమార్ అదనపు కలెక్టర్ విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సేవా దృక్పథం హర్షనీయమని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొనియాడారు. లక్ష్యాలు సాధించిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి అన్నారు.

# ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**దండేపల్లి :** మంచిర్యాల జిల్లాలోని ఉప సర్పంచుల( ) సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు పుట్టపాక తిరుపతి ( అన్నారు. మంచిర్యాల జిల్లా ఉపసర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడుగా దండేపల్లి మండలం తాల్లపేట ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతిని నియమిస్తూ రాష్ట్ర ఉపసర్పంచుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పుల మహేష్ నియామక ఉత్తర్వులు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉప సర్పంచుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. ఉప సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు జితేందర్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు బోయిని తిరుపతి, ఉపసర్పంచ్ లు మాలవత్ రాజు, కాంద్రపు శ్రీలతలక్ష్మణ్, మర్సుకోల్ల ప్రభాకర్, పూదరి రమణయ్య, ఒడ్డేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో సూపర్ మ్యాక్స్ పరిశ్రమలో జరిగిన దొంగతనంపై సమగ్ర విచారణ చేసి అసలు దొంగలను అరెస్ట్ చేయాలి





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**

సూపర్ మాక్స్ కంపెనీ జేఏసీ మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు కంపెనీ గేటు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక నాయకులు సిఐటియు ఎఐటియుసి ఐఎన్టియుసి బీఆర్ఎస్ కే వి , సంఘాల నాయకులు కీలుకాని లక్ష్మణ్. ఉమామహేష్ గుంజ శ్రీనివాస్. రవి సింగ్ మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన రహదారి పక్కనున్న సూపర్ మ్యాక్స్ కంపెనీలో మిషనరీని గుట్టు చప్పుడు కాకుండా వారాలు వారాలు కంపెనీలో తిష్ట వేసి జీడిమెట్ల నుండి హిమాచల్ ప్రదేశ్ కు తరలించడం జరిగిందని తరలించే క్రమంలో లారీలు పెట్టింది ఎవరు మిషనరీ కి సంబంధించిన బిల్లులు జీడిమెట్లలో. ఏ కంపెనీ నుంచి చేశారు ఈ దొంగతనానికి సంబంధించి పూర్తిగా సహకరించి డబ్బులు ఖర్చు పెట్టి సహకరించిన పెద్దలు ఎవరు . తెలపవలసిన పోలీస్ అధికారులు మాత్రం జేఏసీ నాయకులు పోలీసు వాళ్ళని కలిసి దీని వెనకాల ఉన్నది ఎవరు అని అడిగితే మీకు చెప్పాల్సిన అవసరం లేదు మీరు మమ్మల్ని అడగవద్దు అని చెప్పడం జరుగుతుందని ఒకపక్క కార్మికులేమో మూడు సంవత్సరాల నుండి పెండింగ్ జీతాలు రాక కంపెనీ నుండి రావాల్సిన బకాయిల గురించి జేఏసీగా ఏర్పడి కోర్టులో చుట్టూ అధికార పార్టీల నాయకుల చుట్టూ లేబర్ ఆఫీసులో చుట్టూ చెప్పులు. కాళ్ల అరిగేలాగా తిరిగిన కార్మికులకు రావలసిన బకాయలు రాక లోను బకాయిలు చెల్లించలేక పిల్లల ఫీజులు కట్టలేక ఇంటి అద్దెలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే కార్మికులు పదుల సంఖ్యలో గుండెపోటుతో మృతి చెందారని చనిపోయిన వాళ్ళ అంత్యక్రియలు కూడా చందాలు వేసుకొని చేయవలసి వస్తుందని నాయకులు వాపోయారు ఇంత జరుగుతున్నా కార్మిక శాఖ అధికారులు గానీ అధికార పార్టీల ఎమ్మెల్యేలు మంత్రులు ఏమి చర్యలు తీసుకోవడం లేదని ఎన్నికల టైం లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు మేము మీకు అండగా ఉన్నాం. మా ప్రభుత్వం రాంగనే మీ సమస్యను పరిష్కారం చేస్తామని వాగ్దానాలు ఇచ్చారే తప్ప మూడు సంవత్సరాల నుండి సమస్యను పరిష్కారం చేయలేదని అన్నారు ఇప్పటికైనా లేబర్ అధికారులు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని. సూపర్ మాక్స్ కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో మేడ్చల్ జిల్లాలో ఉన్న అన్ని కార్మిక సంఘాల తో జేఏసీగా ఏర్పడి. సూపర్ మ్యాక్స్ కార్మికుల. సమస్య పరిష్కారం కోసం జీడిమెట్ల నుండి లేబర్ ఆఫీస్ అంజయ్య భవన్ వరకు వేల మందితో పాదయాత్ర చేస్తామని కార్మికులకు న్యాయం జరిగేలా ఐ ఆర్ పి నిర్ణయం తీసుకోవాలని, ఈ దొంగతనం వెనకాల పాత యాజమాన్యం మల్హోత్రా మీద కార్మికులకు అనుమానం ఉన్నదని వెంటనే సి ఓ సి నుంచి పాత యాజమాన్యం మలహోత్రాను తొలగిం చాలని అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్ మాక్స్ జేఏసీ నాయ కులు .ఈశ్వర్ రావు లక్ష్మారెడ్డి.సురేష్, రవీందర్, శ్రీనివాస్ , . మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది .

## కాలనీల అభివృద్ధికి సహకారం అందిస్తాం



**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి2 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బీఆర్ఎస్ ఎల్పీవిప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేస్–1లో రూ. 43 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీరోడ్లతో పాటు రూ. 4.50 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలను స్థానిక మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 12 ఏళ్ల కాలంలో పద్మానగర్ ఫేస్–1కాలనీని మౌలిక వసతుల కల్పనలో ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు.కాలనీ సంక్షేమ సంఘం నిరంతరం కాలనీ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తూ అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని కాలనీ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ రవి, ఎస్ఐ ఏ.వినోద్‌కుమార్, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ప్రసాద్‌రావు, కిశోర్‌చారి, పప్పిరెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనాథ్, కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నాతో పాటు నా భర్త ఫోన్లూ ట్యాప్ చేసినట్లుంది



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :** మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శలు చేశారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు.చెడ్డ వాళ్లకి ఓటు వేయాలా.చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు..రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు.బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం.. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

## ఎంజీయూలో హాస్టల్ విద్యార్థుల ఆందోళన

**- భోజనంలో పురుగులు**

**-- నార్కట్‌పల్లి-నల్లగొండ రహదారిపై రాస్తారోకో**



**రామగిరి, ఫిబ్రవరి 02 :** నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్స్ మెస్‌లో అందించే భోజనంలో తరచుగా పురుగులు వస్తుండడాన్ని నిరసిస్తూ విద్యార్థులు సోమవారం వర్సిటీ ప్రధాన ద్వారం నార్కట్‌పల్లి–నల్లగొండ ప్రధాన రహదారిపై దర్నాకు ఉపక్రమించారు. భోజనంలో పురుగులు వస్తున్నాయని పలుమార్లు అధికా రుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ దోమల రమేశ్, హాస్టల్ వార్డెన్స్ విద్యార్థుల వద్దకు వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. నిత్యం ఇవే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ సమస్యలు ఎందుకు పరిష్కరించరని విద్యార్థులు ప్రశ్నించారు.నార్కట్‌పల్లి పోలీసులు వచ్చినప్పటికీ తమ సమస్య పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి లేచేది లేదని విద్యార్థులు భీష్మించి కూర్చున్నారు. యూనివర్సిటీ హాజరు విషయంలో 75 శాతం ఉండాలని నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తున్న వీసీ, యూనివర్సిటీ విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతుంటే ఎందుకు సమస్యను పరిష్కరించారని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ వీసీ బెదిరింపు దోరణితో వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## కోఠి కాల్పుల కేసు పోలీసులను తప్పుదోవ పట్టించిన నిందితులు




**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** హైదరాబాద్‌లోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద జరిగిన కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనలో నిందితులు చాలా తెలివిగా వ్యవహరి ంచి.. పోలీసులనే తప్పుదోవ పట్టించేలా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. గత శనివారం ఉదయం బ్యాంక్ ఏటీఎంలో రూ. 6 లక్షల నగదు డిపాజిట్ చేయడానికి వెళ్లిన రిన్షద్ అనే వ్యక్తిపై ఇద్దరు దుండగులు తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ ఘటనలో రిన్షద్ కాలికి బుల్లెట్ తగలడంతో గాయపడ్డారు. అనంతరం దుండగులు.. బాధితుడి స్కూటీపైనే నగదుతో ఉడాయించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి.. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేపట్టారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా.. దుండగులు స్కూటీపై కాచిగూడ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అయితే నిందితులు ఘటన జరిగిన రోజంతా పలు ఆటోలు మారుతూ సిటీలోనే తిరుగుతూ టైంపాస్ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆ రోజు హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద స్కూటీని వదిలేసి, స్టేషన్ లోపలికి వెళ్లినట్లు నటించిన దుండగులు.. పోలీసులను తప్పుదోవ పట్టించారు. రైలు ఎక్కి పారిపోయారని ఊహించేలా దారి మళ్లించి ఉడాయించారు.కానీ.. నిందితులు రైల్వే స్టేషన్ లోపలికి వెళ్లకుండా సమీపంలోని ఓ డీమార్ట్ వద్ద దుస్తులు మార్చుకుని మరో వేషంలో బయటకు వచ్చినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో బయటపడింది. అక్కడి నుంచి ఆటో తీసుకుని చాంద్రాయణగుట్ట వైపు వెళ్లారు. ఘటన జరిగిన వెంటనే ట్రైన్‌లో వెళితే పట్టుబడతామని ఊహించిన నిందితులు.. ప్లాన్ మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఒకరోజు గడిచాక సిటీ వదిలి నార్త్ స్టేట్స్‌కు వెళ్లి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నెట్‌వర్క్ డేటా, సీసీటీవీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. దుండగుల కాల్పుల్లో గాయపడిన బాధితుడు రిన్షద్.. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కేంద్ర బడ్జెట్ కార్మికులు, ఉద్యోగుల పాలిట శాపం




**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026–27 వార్షిక బడ్జెట్ సామాన్యుడి ఆశలను నీరుగార్చిందని అఖిల భారత విశ్వవిద్యాలయాల ఉద్యోగుల సమాఖ్య, జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ఈ బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని, సామాన్యప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగులు, పేద వర్గాలను విస్మరించిందని ఆయన ధ్వజమెత్తారు. కాకతీయ యూనివర్సిటీలోని టెక్నికల్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) ప్రకారం జీడీపీలో 6 శాతం నిధులు విద్యకు కేటాయించాల్సి ఉండగా, ఈ బడ్జెట్‌లో ఆ ఊసే లేదని, కేటాయించిన 1.39 లక్షల కోట్లు ఏ మూలకూ సరిపోవన్నారు.పైగా ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడం దారుణమన్నారు. ఆరోగ్య రంగానికి 1.06 లక్షల కోట్లు కేటాయించినా, నియంత్రణలేని ప్రైవేట్ హాస్పిటల్స్ వలన పేదలకు వైద్యం భారంగా మారిందని, వీటిని అరికట్టే చట్టపరమైన నిబంధనలు బడ్జెట్‌లో లేవన్నారు. దేశంలో లక్షలాది ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడంపై స్పష్టత లేదన్నారు. 8వ వేతన సంఘం రిపోర్ట్, పాత పెన్షన్ (ఓపీఎస్) పునరుద్ధరణ, ఆదాయం పన్ను పరిమితి పెంచటం వంటి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గాలికొదిలేసిందని, కార్మిక చట్టాల సవరణ ద్వారా హక్కులను హరించి, ఈ బడ్జెట్ పూర్తిగా 'యాంటీ వర్కర్ -- యాంటీ ఎంప్లాయీ' ధోరణిలో రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్మల సీతారామన్ ప్రసంగంలో దేశాభివృద్ధి మాటలు బాగున్నా, వాస్తవానికి ఈ బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉందన్నారు. ఇది కేవలం ధనికుల కోసమే రూపొందించబడిందని శ్రీనివాస్ అన్నారు. సమావేశంలో కార్యదర్శి నలుబోల రాము, వి.నందయ్య, మెట్టు రవి, వై.బాబు, వై. రవికుమార్, ప్రేమసాగర్ పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు దోషులను జైలుకు పంపాలి



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 2 :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీజేపీ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సిట్ విచారణ త్వరలోనే పూర్తి కావాలని, దోషులను జైలుకు పంపాలని కోరారు. తప్పు చేసినవారు కొడుకైనా, కూతురైనా జైలుకు పంపుతానని.. 2014 జూన్‌లో మాజీ సీఎం కేసీఆర్ శాసనసభలో మాట్లాడారని ప్రస్తావించారు రఘునందన్. ఆ మాటలు.. కేసీఆర్‌కు కూడా వర్తిస్తాయని స్పష్టం చేశారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారంలో రఘునందన్ రావు పాల్గొని ప్రసంగించారు.గజ్వేల్ అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ పాత్ర లేదు..గజ్వేల్ అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ పాత్ర ఏమీ లేదని బీజేపీ ఎంపీ విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ తాను పోటీచేసిన గజ్వేల్‌కు 'గడ' అని పేరు పెట్టారని.. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు 'కుడ' అని పేరుపెట్టారు తప్ప.. ఆ నియోజకవర్గాల ఆర్థిక స్థితిగతుల్లో ఎలాంటి మార్పులూ లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్ అభివృద్ధికి నోచుకోలేదని, రెండేళ్లుగా సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌కు మూడు హై స్పీడ్ రైళ్లు..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను విమర్శించే మూర్ఖులంతా అంధులేనని ఎంపీ రఘునందన్ విమర్శించారు. 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సున్నా అని ఒక్కొకరు ఒక్కో తీరుగా మాట్లాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి ఒక్కొక్కరు ఒక తీరుగా వ్యాఖ్యానిస్తున్నారు. బడ్జెట్‌పై ఒక దిక్కు కేటీఆర్.. ఇంకో దిక్కు హరీశ్‌రావు, కవిత మాట్లాడుతున్నారు. కేంద్ర బడ్జెట్‌లో దక్షిణ భారతదేశానికి 7 హైస్పీడ్ రైళ్లు కేటాయిస్తే అందులో హైదరాబాద్‌కు మూడు హైస్పీడ్ రైళ్లు కేటాయించడం జరిగింది. ఈ విషయం.. బావబామ్మర్దులకు కనిపించడం లేదా? గత బడ్జెట్ కంటే రైల్వే రంగానికి ఈసారి 15 శాతం ఎక్కువ బడ్జెట్ కేటాయించారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు సున్నా అని చెబుతున్నరాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఓసారి బడ్జెట్‌ను పరిశీలించాలి. గతంలో కంటే ఈసారి రూ. 1300 కోట్లు రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేటాయించారు' అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## భాగ్యనగరంపై 'సీత' కన్నుపద్దు ప్రసంగంలో ఎక్కడా వినిపించని హైదరాబాద్



**హైదరాబాద్ :** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నగరానికి నిరాశే ఎదురైంది. మహానగరం రూపు రేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1 లక్ష కోట్ల ప్రాజెక్టుల ప్రతిపాదనలు పంపగా, వాటిలో ఏ ఒక్క దానికి కూడా భరోసా ఇవ్వలేదు. ఒక్క హైస్పీడ్ రైల్ కారిడార్ల అంశంలో తప్ప, ఆ గంటన్నర ప్రసంగంలో మరెక్కడా హైదరాబాద్ పేరు కనిపించలేదు, వినిపించ లేదు. రూ. 1 లక్ష కోట్లకు పైగా నిధులు అవసరం : మూసీ పునరుజ్జీవ కార్యక్రమం, ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్), మెట్రో రెండో దశ ప్రాజెక్టు, తదితర ప్రాజెక్టులు హైదరాబాద్ అభివృద్ధికి చాలా కీలకమైనవి. కానీ వాటిని పూర్తి చేయడానికి రూ. 1 లక్ష కోట్లకు పైగా నిధులు అవసరం. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతూ ఎన్నోసార్లు కేంద్రానికి లేఖ రాసిందని, వాటి ప్రస్తావన లేకుండానే బడ్జెట్ రూపుదిద్దుకోవడం నిరాశకు గురి చేసిందని ప్రభుత్వ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర పద్దులో మౌలిక సౌకర్యాలకు పెద్దపీట వేసినప్పటికీ రాష్ట్రానికి ప్రయోజనం కలిగే ప్రకటనలు లేవని నిపుణులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ, ఆర్ఆర్ఆర్, గ్రీన్? ఫీల్డ్ రేడియల్ రోడ్లు తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని పలు సంస్థల అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మూసీకి మద్దతు తప్పనిసరి : ఈ మహానగరంలో ఉన్న మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును పూర్తి చేయడం చాలా అత్యవసరం. కేంద్ర ప్రభుత్వ సిఫార్సులో మొదటి దశ పనులకు రూ. 4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ప్రాథమికంగా అంగీకారం తెలిపినప్పటికీ, మిగిలిన దశలు పూర్తవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సిందే.పన్ను మినహాయింపుతో పెరుగుతున్న డిమాండ్? : బడ్జెట్‌లో డేటా సెంటర్లకు ప్రకటించిన పన్ను రాయితీలతో నగరానికి మరిన్ని కేంద్రాలు వచ్చే అవకాశముందని నిర్మాణ సంస్థల అంచనా. హైదరాబాద్?లో ఇప్పటికే అమెజాన్ వెబ్ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్ అజూర్ తదితర సంస్థలు డేటా సెంటర్లను కల్గి ఉన్నాయి. టాక్స్ మినహాయింపుతో ఈ రంగంలో పెట్టుబడుల రాకతో ఉపాధి అవకాశాలతో పాటు గృహాలకు డిమాండ్? పెరుగుతుందని జీహెచ్ఆర్ ఇన్‌ఫ్రా సీఈవో కార్తీక్‌రెడ్డి తెలిపారు.

## రాజ్యాంగాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్



**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాజకీయంగా వేధింపులకు గురిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ నిరంతరం తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటారని అన్నారు. దొంగతనంగా రాత్రికి రాత్రి పోలీసులు కేసీఆర్ నివాసం నందినగర్ ఇంటి గోడకు నోటీస్ అంటించారని విమర్శించారు.కనీసం సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ పాటించకుండా నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ స్థాయిని తగ్గించలేరని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్లు అభివృద్ధి పథంలో అగ్రభాగాన నిలిపిన అపర భగీరథుడు కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని సిట్ పేరిట విచారణ చేయడం సరికాదన్నారు. విచారణ పేరుతో పోలీసులు హైదరాబాద్ నగరాన్ని అష్టదిగ్బంధనం చేశారని, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని వేధింపులకు పాల్పడినా ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తునే ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపడుతామని అన్నారు. పాలన చేతకాక, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఇలాంటి డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలో డైవర్షన్లు నిత్యకృత్యంగా మారాయని చెప్పారు.

## సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్‌కు షాక్ ఆ పిటిషన్ తిరస్కరణ




**హైదరాబాద్ :** సోషల్ మీడియాలో చేస్తున్న రాజకీయ పోస్టులపై గతంలో తెలం గాణ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వివిధ ప్రాంతాల్లో పలు వురుపై క్రిమినల్ కేసులు నమోదు చేసింది. ఈ విషయం తెలంగాణ హైకోర్టుకు చేరింది. పోలీసులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు.. రాజకీయ విమర్శలు చేసినంత , క్రిమినల్ కేసులు పెట్టడానికి వీలు లేదంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేసిన తెలంగాణ సర్కార్‌కు తాజాగా చుక్కెదురైంది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది.ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. సంబంధం లేని వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా రాజకీయ ప్రత్యర్థులపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా పరిణామంతో ఇలాంటి ధోరణికి చెక్ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇలా విమర్శలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడితే.. వారి భావప్రకటన స్వేచ్ఛను హరించినట్లేనని అంటున్నారు.హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలు..సోషల్ మీడియాలో రాజకీయ నాయకులను విమర్శిస్తే ఐపీసీ/ బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకూడదు. దీనికి సంబంధించి జారీ చేసిన మార్గదర్శకాలు పాటించాలి.బాధితులతో సంబంధం లేని థర్డ్ పార్టీ వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం చట్టవిరుద్ధం. వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. కేవలం విమర్శలకే అరెస్టులకు పాల్పడటం సరికాదు.పరువు నష్టానికి సంబంధించిన ఫిర్యాదులపై.. పోలీసులు నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. బాధితులను మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాల్సిందిగా సూచించాలి. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 174(2) కింద మేజిస్ట్రేట్ జారీ చేసిన ఆదేశాల ప్రకారమే పోలీసులు చర్యలు తీసుకోవాలి.ప్రతి సందర్భంలోనూ యాంత్రికంగా అరెస్టులు చేయకూడదు. దీనికి సంబంధించి అర్నేష్ కుమార్ వర్సెస్ బిహార్ కేసులో.. సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పక పాటించాలి.

# విధ్వంసకర రాజకీయాలకు జగనే మూల కారణం: యనమల రామకృష్ణుడు

**అమరావతి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్.. రాజకీయ ఆయుధాలుగా ప్రతీకారం, గూండాయిజం, నేరపూరిత కుట్రలనే ఉపయోగిస్తున్నారని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని చెబుతున్న జగన్, ఆయన అనుచరులు.. రాష్ట్రంలో ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించాలని మాట్లాడటం పూర్తిగా రాజకీయ కుట్రేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయినా.. నేర రాజకీయాలురాష్ట్రంలో జరుగుతున్న అశాంతి, నేర కార్యకలాపాలకు జగన్, ఆయన అనుచరులే ప్రధాన సృష్టికర్తలని యనమల ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతీకార రాజకీయాలతో ప్రత్యర్థులను అణచివేసేందుకు ఇలాంటి చర్యలే చేపట్టిందని గుర్తు చేశారు. అధికారం కోల్పోయాక కూడా అదే విధమైన నేర రాజకీయాలను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. జగనే మూల కారణం..ప్రజాస్వామ్య వ్యవస్థపై




జగన్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని, విధ్వంసకర రాజకీయాలకు ఆయనే మూల కారణమని వ్యాఖ్యానించారు. శాసనసభ లోపల, వెలుపల.. సీఎం చంద్రబాబుపై జగన్ అనుచరులు అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలచే ఎన్నికోబడిన నాయకుడిగా ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే ధైర్యం జగన్‌కు లేదని యనమల ఎద్దేవా చేశారుఅధికారం చేజిక్కించుకో వాలనే..శాంతి భద్రతలు విఫలమయ్యాయని తప్పుడు ప్రచారం చేస్తూ, బలవంతంగా అధికార పీఠాన్ని చేజిక్కించుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు యనమల. వైసీపీ వర్గ రాజకీయ ప్రవర్తన. రాష్ట్రాన్ని మాఫియా కార్యకలాపాలకు కేంద్రంగా మార్చే ప్రమాదముందన్నారు. జగన్ రాజకీయాల్లోని నీచత్వాన్ని ప్రజలు గమనించాలని యనమల రామకృష్ణుడు సూచించారు.

# వైసీపీ చర్యలపై అప్రమత్తంగా ఉండండి సీనియర్ మంత్రుల హెచ్చరిక

**అమరావతి, ఫిబ్రవరి 2:** కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలతో టీడీపీ సీనియర్ నేతలు మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వైసీపీ కవ్వింపు చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని వైసీపీ(జా) ప్లాన్ చేస్తోందని.. అందుకే ఆ పార్టీ నేతలు బూతు పురాణం ఎంచుకున్నారని మంత్రులు తెలిపారు. వారి ట్రాప్‌లో పడొద్దని టీడీపీ నేతలకు సూచించారు. డైవరష్న్ పాలిటిక్స్‌లో భాగంగా వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలంతా వైసీపీని చీదరించుకుంటున్నారన్నారు. 20 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని.. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వారు తెలిపారు. ఇటీవల కాలంలో వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారని సీనియర్ మంత్రులు తెలిపారు. రెండు రోజులుగా జరిగిన సంఘటనపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వైసీపీ ఇలా చేయడం వల్లే 2024లో ప్రజలు వారికి అధికారం లేకుండా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

# తప్పు చేసిన ప్రతి ఒక్కరిని చట్టపరంగా శిక్షిస్తాం

అమరావతి : ఏపీలో అలజడి సృష్టించి శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు వైసీపీ ప్రజలను రెచ్చ గొట్టే చర్యలకు దిగుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. టీడీపీ శ్రేణులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండి సంయమనం పాటించాలని సూచించారు. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాపై సోమవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల టీడీపీ నాయకులతో మాట్లాడారు. రాష్ట్రంలో తప్పులు చేసిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీ నాయకులు కల్తీ జరుగలేదని ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తుందని



ఆరోపించారు. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, మంత్రులు, నాయకులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. హింస, విధ్వంసం, అవినీతి ధ్యేయంగా ఆవిర్భవించిన వైసీపీ ట్రాప్‌లో పడొద్దని హితవు పలికారు. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమిపై అనవసర విషయాల్లో అవాస్తవాలను ప్రచారం చేస్తుందని ఆరోపించారు. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే ధ్యేయమని అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రులు పాల్గొన్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన జోగి రమేశ్ కుమారుడు



**అమరావతి:** వైసీపీ మాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు రోహిత్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. తమ ఇంటికి నిప్పుపెట్టిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల తమ ఇంటి వద్ద జరిగిన అగ్నిప్రమాదం వెనుక ఉద్దేశపూర్వక కుట్ర ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు రోహిత్. అదే విధంగా.. తమ ఇంటి వద్ద తగిన భద్రత కల్పించాలని కోరుతూ మరో అనుబంధ పిటిషన్‌నూ ఆయన దాఖలు చేశారు. పరిస్థితి అత్యవసరమైనదని పేర్కొంటూ ఈ వ్యాజ్యాన్ని లంచ్ మోషన్‌గా స్వీకరించాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై స్పందించిన న్యాయస్థానం.. నేడు మధ్యాహ్నం విచారణ చేపట్టనున్నట్లు స్పష్టం చేసింది.

# పవన్ కళ్యాణ్‌పై ప్రేమతోనే చంద్రబాబు, లోకేష్‌లకు ముద్రగడ పద్మనాభరెడ్డి లేఖ

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పొలిటికల్ హీట్ పెరిగింది.. మాజీ మంత్రి అం బటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై టీడీపీ కార్యకర్తలు దాడి చేయడం, నిప్పు పెట్టడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తోం ది.. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయంటూ ఆ పార్టీ నేతలు ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ పరిణామాలపై వైఎస్సా ర్‌సీపీ నేత ముద్రగడ పద్మనాభం ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు ఓ లేఖ రాశారు. రాష్ట్రంలో గాడితప్పిన రాక్షస పాలనలో దహనకాండను చూస్తున్నానని.. చేస్తున్నారని ఆరోపించారుముద్రగడ తన లేఖలో.. 'ఈ మద్య గాడి తప్పిన రాక్షస పాలనలో దహనకాండ చూస్తున్నానండి. దీనికన్నా గౌరవ ప్రధానమ ంత్రి గారిని కోరి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎమర్జెన్సీ పెట్టమని అడగండి. దీని ద్వారా ప్రతిపక్షాన్ని మీ పదవీ కాలం అయ్యే వరకు జైలులో పెట్టడానికి ఉపయోగపడుతుందని నా బలమైన అభిప్రాయమండి. మాజీ మంత్రులు, రజనీ గారిని, అంబటి గారిని, జోగి రమేష్ గారిని ఘోరాతి ఘోరంగా అవమానించడం ఎంత వరకూ న్యాయమండి. దేశంలో ఏ రాష్ట్రంలో అయినా మీలాంటి పాలన ఎక్కడైనా ఉన్నదా అండి?. తిరుపతి లడ్డూలో నెయ్యిలో కల్తీ జరగలేదని సీబీఐ వారు రిపోర్టు ఇవ్వడంలో మీరు చెప్పింది పచ్చి అబద్ధమని తేలిపోవడం వల్ల..



ఆ అబద్దాన్ని కప్పి పుచ్చుకోవడానికి మీరు పడుతున్న పాట్లు ఇంతా అంతా కాదా అండి' అంటూ లేఖలో ప్రస్తావించారు.' ఒకమాట చంద్రబాబునాయుడు గారు.. మా తండ్రి గారు అప్పుడప్పుడూ మాట్లాడుతున్నప్పుడు ఎప్పుడూ అబద్ధం ఆడవద్దు, ఒక అబద్దానికి 100 అబద్దాలు చెప్పిన సరి చేయలేము జాగ్రత్త అని చెప్పేవారండి. ఈ రోజు మీరు ఆడిన అబద్దానికి మీరు, మీ పార్టీ ఎంతో నష్ట పోయిందండి. సీబీఐ వారి రిపోర్టు వచ్చిన తరువాత అయినా నేను కల్తీ గురించి చెప్పింది.. పొరపాటు అయ్యిందంటే చాలా బాగుండేదండి, మీ గౌరవం పెరిగేదండి. బాబు గారు మరొక చాలా ముఖ్యమైన విషయం అండి తమరి పరిపాలనలో ఎంత సేపు కాపు కులాన్ని టార్గెట్ చేస్తున్నారు. గతంలో నా కుటుంబాన్ని అంబటి గారి కుటుంబాన్ని అవమానాలకు గురి చేశారు, చేస్తున్నారు ఎంత వరకూ మీకు మంచిదని పిస్తుందండి' అని ఆవేదన వ్యక్తం చేశారు ముద్రగడ పద్మనాభ రెడ్డి.'గతంలో కాపు కులానికి, మీకు అధికారం రావడం కోసం బీసీ రిజర్వేషను ఇస్తానని అధికారంలోకి వచ్చిన తరువాత తమరు మొండి చేయి చూపించడం అందరికి తెలిసిందే. ఈ కులం మీ మీద ఎంతో కోపంగా ఉన్నా.. గౌరవ డిప్యూటీ ముఖ్యమంత్రి గారిపై ప్రేమతో మీకు మద్దతు ఇవ్వడం జరిగిందని నా అభిప్రాయమండి. వారి మద్దతు ఇవ్వడం వలన మీరు జైలులో ఉన్నప్పుడు డీలా పడిపో యిన మీ కార్యకర్తలు రోడ్డు మీదకు వచ్చిన సంగతి.. అధికారం లోకి వచ్చిన సంగతి నిజం కాదా ముఖ్యమంత్రి గారు?. అయినా ఈ కులం మీద ఎప్పుడూ మీరు రగిలిపోతానే ఉన్నారు. దయచేసి ఈ కులాన్ని ఈ రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రానికి కట్టు బట్టలతో పంపించే కార్యక్రమం చేయండి' అని లేఖను ముగించారు.

# ట్రావెల్ ఏజెన్సీ మోసం ఇబ్బందుల్లో ప్రయాణికులు

**కడప, ఫిబ్రవరి 2 :** కడప కేంద్రంగా సాగుతున్న ఒక భారీ ట్రావెల్ మోసం వెలుగులోకి వచ్చింది. ఆధ్యాత్మిక యాత్రల పేరుతో అమాయక పర్యాటకులను నమ్మించి, విదేశీ గడ్డపై వారిని గాలికొదిలేసిన ఈ ఘటన బాధితులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కడప నగరానికి చెందిన 'గో న్యూ హాలిడేస్ ' అనే ట్రావెల్ ఏజెన్సీ రామేశ్వరం, శ్రీలంక టూర్ ప్యాకేజీల పేరుతో భారీ వసూళ్లకు పాల్పడి.. తీరా అక్కడికి వెళ్లాక




పర్యాటకులను నట్టేట ముంచింది. ఏం జరిగిందంటే. కడప కేంద్రంగా ఉదయ భాస్కర్ అనే వ్యక్తి ఈ ట్రావెల్ ఏజెన్సీని నడుపుతునట్లు బాధితులు గుర్తించారు. ఒక్కో పర్యాటకుని వద్ద సుమారు రూ. 60 వేలు వసూలు చేసి, శ్రీలంక టూర్ ప్యాకేజీని ఖరారు చేశారు. శ్రీలంకలో తమ ప్రతినిధి రిసీవ్ చేసుకుంటాడని.. వసతి, భోజన సౌకర్యాలున్నీ తామే చూసుకుంటామని నమ్మబలికారు. బెంగళూరు నుంచి 11 మంది, హైదరాబాద్ నుంచి 40 మంది పర్యాటకులు శ్రీలంక చేరుకోగా.. అక్కడ వారిని పట్టించుకునే వారేలేకుండా పోయారు. ప్రస్తుతం వీరంతా అక్కడి లోకల్ ట్రావెల్ సంస్థల సాయంతో తలదాచుకుంటున్నారు. బాధితుల ఆవేదన..ప్రస్తుతం శ్రీలంకలో ఇబ్బందులు పడుతున్న బాధితులు తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ నెల 6న తిరుగు ప్రయాణం టికెట్లు బుక్ చేశారని.. అయితే నిందితుడు వాటిని ఎక్కడ రద్దు చేస్తాడోనని బాధితులు భయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి.. తాము సురక్షితంగా ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. కఠిన చర్యలుకడప కేంద్రంగా పనిచేస్తున్న 'గో న్యూ హాలిడేస్' ట్రావెల్ ఏజెన్సీ మోసం తీవ్ర కలకలం రేపుతోంది. విదేశీ టూర్ పేరుతో సామాన్యులను మోసం చేయడం తీవ్ర నేరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఉదయభాస్కర్ అనే వ్యక్తిపై ఏపీ ప్రభుత్వం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీఎంను తిట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం అంబటిపై శ్రీనివాస్ వర్మ ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. అంబటి రాంబాబు వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని తిట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని, రాజకీయాల్లో నైతిక విలువలకు పూర్తి వ్యతిరేకమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు కేంద్ర హోంమంత్రిని కలవవచ్చన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేత చేసిన అసభ్య వ్యాఖ్యల కారణంగా రాష్ట్ర కూటమి నేతలు వ్యతిరేకత వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని రాష్ట్రపతి, హోంమంత్రిని కలవాలనుకోవడం వైసీపీ



రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని శ్రీనివాస్ వర్మ అన్నారు. గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైన వైసీపీకి.. ప్రతిపక్ష హోదా లేదని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం మంచిది కాదన్నారు. గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని ఆయన సూచించారు. ఏపీలో వైసీపీ ఆవిర్భావం కావడం రాష్ట్ర ప్రజల కర్మ అని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులను దూషించడం మంచిది కాదన్నారు శ్రీనివాస్ వర్మ. కొడాలి నాని, అప్పలరాజు, అంబటి రాంబాబు లాంటివారు దూషణలు చేస్తున్నా.. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న జగన్ ఇలా మాటాడొద్దని చెప్పిన సందర్భాలు లేవని పేర్కొన్నారు. భార్యాబిడ్డలను తిడుతుంటే జగన్ మోహన్ రెడ్డి ఆనందపడిన తీరును అందరూ చూశారని మంత్రి శ్రీనివాస్ వర్మ చెప్పుకొచ్చారు.

# ఏపీలో అరాచకాలపై జాతీయ స్థాయి ఉద్యమం

**అమరావతి :** రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై జాతీయ స్థాయి ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడారు. జాతీయ ఉద్యమం కోసం వైఎస్ జగన్‌తో మాట్లాడి కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. చద్రబాబు ప్రభుత్వం చట్టాలను చేతుల్లోకి తీసుకుని వైసీపీ నాయకులపై మూడ్రోజులుగా దుర్మార్గానికి పాల్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అంబటి ఇళ్లు దహనం, జోగి రమేష్ ఇంటిపై పెట్రోలు బాంబులు వేయడం దౌర్జన్య పాలనకు పరాకాష్ట అని విమర్శించారు. జరుగకూడని సంఘటన జరిగితే



అందుకు బాధ్యులెవరంటూ ప్రశ్నించారు. రాష్ట్రం మరో బిహార్ మాదిరిగా తయారవుతుందని ఆరోపించారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు నియమించబడ్డ రాష్ట్ర డీజీపీ ఏం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు వద్ద ఉడుంగి పనికోసం కాదని అన్నారు. దాడులు ప్రోత్సహించి చంద్రబాబు అప్రతిష్ట మూటకట్టుకోవద్దని హితవు పలికారు. రాష్ట్రంలో ఏదో ఒక సమస్య వస్తే దానిని డైవర్ట్ చేయడానికి ప్రజలు ఇబ్బందులు పడేవిధంగా అనేక రకాలు కుట్రలు చేస్తారని ఆరోపించారు. రాష్ట్రంలో హింసకాండ జరిగితే బీజేపీ, జనసేనఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. అంబటి రాంబాబు ఎప్పుడు లైన్ తప్పి మాట్లాడలేదని అన్నారు. కేంద్ర మంత్రి పౌరుషంగా మాట్లాడడంపై అభ్యంతరం సంపద సృష్టిస్తామని చెప్పి విశాఖలో

# రెండు తెలుగు రాష్ట్రాల్లో పులుల కలకలం

**ఉదయగిరి :** రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పులులు కలకలం రేపుతున్నాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పులుల సంచారం ఎక్కువైపోయింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాల్లోకి వచ్చిన పులులు అలజడి సృష్టిస్తున్నాయి. మొన్నటి వరకు ఏలూరు జిల్లా ఏజెన్సీని వణికించిన పెద్దపులి ఇప్పుడు తూర్పు గోదావరిలోకి ప్రవేశించింది. నిన్న రాజమహేంద్రవరం రూరల్ తొర్రేడులో పశువులపై దాడి చేసి చంపేసింది. పులి దాడిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధి కారులు మీడియా సమావేశం నిర్వహిస్తుండగా.. వారి వెనకాలే పులి కనిపించింది. పులి సంచారం నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు రాజమండ్రి రూరల్, కోరుకుంట్ల, సీతానగరం మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. పిల్లల్ని బయటకు వెళ్లనీయ కుండా జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించింది. ఇక నెల్లూరు జిల్లా దత్తలూరు మండల ం నందిపాడులోనూ పెద్దపులి కలకలం సృష్టిస్తోంది. రేమానుకుంట వద్ద స్థానికులకు పెద్దపులి కనిపించింది. ఉదయగిరి ప్రాంతాలవారు

# లాభాల్లో దేశీయ సూచీలు ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఆదివారం నాడు భారీగా పతనమైన దేశీయ సూచీలు సోమవారం కోలుకున్నాయి. ఓ మోస్తరు నష్టాలతో ప్రారంభమమైన సూచీలు ఆ తర్వాత లాభాల్లోకి ప్రవేశించాయి. మళ్లీ 81 వేల మార్క్‌కు చేరుకున్నాయి. అయితే అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, బడ్జెట్ విశ్లేషణల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. కనిష్టాల వల్ల మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడంతో సూచీలు లాభాల్లో కదలాడుతున్నాయి గత సెషన్ ముగింపు (80,722)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 150 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి ఎగబాకింది. ఒక దశలో 500 పాయింట్లకు పైగా లాభపడి 81 వేల మార్క్ దాటింది. అయితే ఆ తర్వాత అమ్మకాల కారణంగా కిందకు దిగి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 183 పాయింట్ల లాభంతో 80,906 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 27 పాయింట్ల లాభంతో 24,852 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్‌లో జీఎమ్‌ఆర్ ఎయిర్‌పోర్ట్, బీఎస్ఈ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రో, లోథా డెవలపర్స్, నాల్కో మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (ంష్టుతీవ ఝతీనెవ్ అవషం). ఆయిల్ ఇండియా, భారత్ డైనమిక్స్, హడ్కో, రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. డెరివేటివ్స్‌పై సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) పెంపుపై ఈక్విటీ మార్కెట్ తీవ్రంగా స్పందించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన బడ్జెట్లో ఈ పన్నును 0.02% నుంచి 0.05 శాతానికి పెంచుతున్నట్టు ప్రతిపాదించారు. బడ్జెట్ ప్రతిపాదన నేపథ్యంలో ఆదివారం అయినప్పటికీ స్టాక్ ఎక్స్ఛేంజీలు ప్రత్యేక ట్రేడింగ్ సెషన్ నిర్వహించాయి. బడ్జెట్ ప్రతిపాదనలు ప్రారంభించినప్పుడు లాభాల్లో ఉన్న మార్కెట్ ఈ ప్రతిపాదన రాగానే ఉన్నట్టుండి భారీ పతనం చవి చూసింది. ఒక దశలో సెన్సెక్స్ 2,370.36 పాయింట్లు నష్టపోయి మానసిక అవధి 80,000 కన్నా కూడా దిగజారింది. తదుపరి నష్టాలు కొంత పూడ్చుకున్నా కల్లోలం తప్పలేదు. సెన్సెక్స్ 1,546.84 పాయింట్ల నష్టంతో 80,722.94 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 748.9 పాయింట్లు కోల్పోయినా ఆ నష్టాన్ని 495.20 పాయింట్లకు కుదించుకుని 24,825.45 వద్ద ముగిసింది. సెన్సెక్స్ షేర్లలో ఎస్‌బీఐ 5.61¸ నష్టపోగా అదానీ పోర్ట్స్ 5.53¸ నష్టపోయింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, టైటన్ లాభపడ్డారు బడ్జెట్ షాక్‌తో రూ.9.40 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. బీఎస్ఈలో లిస్టింగ్ అయిన కంపెనీల మార్కెట్ విలువ నికరంగా రూ.9,40,581.75 కోట్లు దిగజారి రూ.4,50,61,658.60 కోట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 11 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 208 పాయింట్ల నష్టంతో డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 91.60గా ఉంది.

# పాక్ నిర్ణయంపై ఐసీసీ కన్నెర్ర




భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 ఫైనల్ ఫిబ్రవరి 15న జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్ విషయంలో పాకిస్తాన్ ఓ కీలక అడుగు వేసింది. భారతదేశంతో జరిగే మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. పాకిస్తాన్ ప్రభుత్వం తన శ హ్యాండిల్‌లోని పోస్ట్ ద్వారా దీనిని ప్రకటించింది. అయితే, అధికారిక నోటిఫికేషన్ బీసీసీఐ, ఐసీసీకి చేరుకోలేదు. పాకిస్తాన్ తన నిర్ణయం నుంచి వెనక్కి తగ్గకపోతే, ఐసీసీ పాకిస్తాన్ క్రికెట్‌పై కఠిన చర్యలు తీసుకోవచ్చు. దీని ఫలితంగా ఐదు ప్రధాన నష్టాలు సంభవించవచ్చు. 1. పాకిస్తాన్ క్రికెట్ జట్టు భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరిస్తే, అది దాదాపు రూ. 315 కోట్లు నష్టాన్ని చవిచూడవచ్చు. ప్రసారకులు పాకిస్తాన్‌పై ఈ గణనీయమైన మొత్తాన్ని జరిమానాగా విధించవచ్చు. 2. ఐసీసీ పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు ఏటా దాదాపు 285 కోట్ల రూపాయల ఆదాయాన్ని అందిస్తుంది. పాకిస్తాన్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, ఐసీసీ ఈ మొత్తాన్ని కూడా స్తంభింపజేయవచ్చు. 3. 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనడం కోసం పాకిస్తాన్ దాదాపు రూ. 41 మిలియన్ల ప్రవేశ రుసుమును అందుకోనుంది. ఐసీసీ ఈ మొత్తాన్ని కూడా నిలిపివేయవచ్చు. 4. హైబ్రిడ్ మోడల్ కింద భారతదేశంలో జరిగే 2026 టీ20 ప్రపంచ కప్ కోసం పాకిస్తాన్‌ను ఐసీసీ ఇప్పటికే ఆమోదించింది. ఇక్కడ పాకిస్తాన్ తన అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడుతుంది. అయితే, పాకిస్తాన్ తన ప్రవర్తనను మెరుగుపర చడంలో విఫలమైతే, ఐసీసీ దానిని భవిష్యత్ క్రికెట్ టోర్నమెంట్ల నుంచి అనర్హులుగా ప్రకటించవచ్చు. 5. పాకిస్తాన్ భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరిస్తే, ఆ మ్యాచ్‌కు రెండు పాయింట్లు కోల్పోతుంది. దాని నెట్ రన్ రేట్ కూడా ప్రభావితమవుతుంది. అయితే, భారతదేశం మ్యాచ్ ఆడటానికి నిరాకరించలేదు ఆడకుండానే పూర్తి రెండు పాయింట్లు అందుకుంటుంది.

# భయ్యా.! నువ్వు దరిద్రానికి బ్రాండ్ అంబాసిడర్‌వి



భారత వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్ పేరు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తనకు లభించిన అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో అతని దారుణమైన వైఫల్యం. ఈ కీలకమైన సిరీస్‌లో సంజూ శాంసన్ బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌లలో వరుసగా 10, 6, 0, 24, 6 స్కోర్లు మాత్రమే నమోదు చేశాడు. మొత్తం సిరీస్‌లో 9.2 సగటుతో కేవలం 46 పరుగులు మాత్రమే చేయడం అతని ఫామ్ లేమిని స్పష్టం చేసింది. ఈ పేలవ ప్రదర్శనతో రాబోయే టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టులో అతనికి చోటు దక్కడం కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత ఫామ్, జట్టు కాంబినేషన్‌ను పరిగణనలోకి తీసుకుంటే, సంజూ శాంసన్‌ను టీ20 వరల్డ్ కప్ 2026 ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. యువ ఆటగాళ్లకు, మంచి ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్‌లకు అవకాశాలు ఇవ్వాలని నెటిజన్లు అంటున్నారు. మరోవైపు, భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల హాఫ్ సెంచరీ, సెంచరీలతో తన సత్తాను చాటుకున్నాడు. ఇది టీ20 వరల్డ్ కప్‌లో ఓపెనర్‌గా కిషన్‌కు చోటు దాదాపుగా ఖాయం చేసిందని మాజీలు భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో, సంజూ శాంసన్ భారత టీ20 జట్టులో బెంచ్‌కే పరిమితం కావచ్చు. ప్రపంచకప్ అనంతరం అతను జట్టులో ఎంపిక కాకపోవచ్చని అంచనా వేస్తున్నారు. మొత్తానికి, సంజూ శాంసన్ టీ20 అంతర్జాతీయ కెరీర్ దాదాపు ముగిసిందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. ప్రస్తుత భారత టీ20 జట్టులో అతని భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. అతని భవిష్యత్తు ఐపీఎల్ వంటి దేశవాళీ టోర్నమెంట్‌లకే పరిమితం కావచ్చని చాలా మంది భావిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఖజానా కళకళ ఏకంగా రూ.3.16 లక్షల కోట్ల ఆదాయం!




2026-27 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జాతీయం చేసిన బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి రూ.3.16 లక్షల కోట్ల డివిడెండ్, మిగులును పొందే అవకాశం ఉంది. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే దాదాపు 3.75 శాతం ఎక్కువ. పార్లమెంటులో సమర్పించబడిన సవరించిన అంచనాల (=జు) ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.3.05 లక్షల కోట్లు అందుకోవచ్చని అంచనా. ఇది ఫిబ్రవరి 2025లో సమర్పించబడిన కేంద్ర బడ్జెట్‌లో రూ.2.56 లక్షల కోట్లు. ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర పెట్టుబడుల నుండి వచ్చే డివిడెండ్లు రూ.75,000 కోట్లుగా అంచనా వేయబడిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.71,000 కోట్లు అని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ ఆదాయ చట్రంలో, ప్రభుత్వ రసీదులను విస్తృతంగా పన్ను రాబడి, పన్నుయేతర రాబడిగా వర్గీకరించారు. ఆదాయపు పన్ను, కార్పొరేషన్ పన్ను, +రూ, కస్టమ్స్ సుంకాలు, ఎక్సైజ్ సుంకాలు వంటి పన్ను రాబడి సాధారణంగా ప్రభుత్వ మొత్తం ఆదాయ రసీదులలో అతిపెద్ద భాగాన్ని కలిగి ఉంటుంది, ఇది మొత్తం ఆదాయ రసీదులలో దాదాపు 80 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉంటుంది. అయితే పన్నుయేతర ఆదాయం మిగిలిన చిన్న భాగాన్ని కలిగి ఉంటుంది. పన్నుయేతర ఆదాయం అనేది ప్రభుత్వం పన్ను విధించడం కాకుండా ఇతర కార్యకలాపాల నుండి సంపాదించే పునరావృత ఆదాయ వనరు. ఇందులో రుణాలపై వడ్డీ, రుసుములు, జరిమానాలు, రాయల్టీలు, లైసెన్స్ ఫీజులు (స్పెక్ట్రం వేలం వంటివి) ప్రభుత్వ సంస్థలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చే డివిడెండ్లు, లాభాలు ఉంటాయి. ఇటీవలి సంవత్సరాలలో =దీ× నుండి డివిడెండ్ బదిలీలు పన్నుయేతర ఆదాయానికి అతిపెద్ద దోహదపడే వాటిలో ఒకటిగా ఉద్భవించాయి. గత దశాబ్దంలో ఈ బదిలీలు గణనీయంగా పెరిగాయి, కొన్నిసార్లు ఇతర డివిడెండ్ వనరులను మించిపోయాయి. పన్నుయేతర రసీదులను పెంచుతున్నాయి.

# ఆరు సంవత్సరాలలో అతిపెద్ద పతనం రూ.9.40 లక్షల కోట్లు కోల్పోయిన పెట్టుబడిదారులు



ఒకటి కాదు రెండు కాదు లక్షల కోట్ల ఆస్తి మదుపర్ల సంపద ఆవిరైపోయింది. మన దేశీయ మార్కెట్లు ఇన్వెస్టర్లకు చుక్కలు చూపించాయి. ఆదివారం (ఫిబ్రవరి 1) ఉదయం స్టాక్ మార్కెట్ ప్రారంభమైన తీరు, బడ్జెట్ ప్రసంగం తర్వాత కూడా సెన్సెక్స్ -- నిఫ్టీ ఊపందుకున్నాయి. మార్కెట్ ఉత్సాహంగా కొనసాగుతుందని అనిపించింది. కానీ అది అంతలోనే ఆశలు అడియాసలు అయ్యాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పెషల్ టాక్స్ (ాుి) పై పన్ను పెంపును ప్రకటించి, బైబ్యాక్‌లపై పన్నును పెంచిన వెంటనే, స్టాక్ మార్కెట్ తన ఉత్సాహాన్ని కోల్పోయింది. పెట్టుబడిదారులు గణనీయమైన నష్టాలను చవిచూశారు. ఒకానొక సమయంలో, సెన్సెక్స్ దాదాపు 2,400 పాయింట్లు పడిపోయింది. నిఫ్టీ 749 పాయింట్లు పడిపోయింది. అయితే, మార్కెట్ ఆ తరువాత కాస్త కోలుకుంది. చివరికి 2% కంటే తక్కువ క్షీణతతో ముగిసింది. ఇది ఆరు సంవత్సరాలలో బడ్జెట్ రోజున అతిపెద్ద క్షీణత. కుప్పకూలిపోయిన సెన్సెక్స్, నిఫ్టీలుఫిబ్రవరి 1న జరిగిన ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్ -- నిఫ్టీ బాగా పడిపోయాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ (ాుి) పెంచాలని ప్రతిపాదించిన తర్వాత పెట్టుబడిదారులు లాభాలను నమోదు చేసుకున్నారు. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఖీడూ) విభాగంలో అధిక ఊహాగానాలను అరికట్టడమే ఈ చర్య లక్ష్యం అని ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రారంభ లాభాలను తిప్పికొడుతూ, సెన్సెక్స్ 2,370.36 పాయింట్లు అంటే 2.88 శాతం పడిపోయి 80,000 మార్కు కంటే దిగువన 79,899.42కి చేరుకుంది. ఇది 1,546.84 పాయింట్లు అంటే 1.88 శాతం తగ్గి 80,722.94 వద్ద ముగిసింది. నిఫ్టీ 495.20 పాయింట్లు అంటే 1.96 శాతం తగ్గి 24,825.45కి చేరుకుంది. మొత్తం రోజులో, ఇది 748.9 పాయింట్లు అంటే 2.95 శాతం పడిపోయి 24,571.75కి చేరుకుంది. భారీ క్షీణత చవిచూసిన స్టాక్స్ ఇవే..!బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల షేర్లను భారీగా అమ్మడం వల్ల మార్కెట్ క్యాప్ రూ.9.40 లక్షల కోట్ల మేర తగ్గింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు 5.61 శాతం, అదానీ పోర్ట్స్ షేర్లు 5.53 శాతం పడిపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఐటిసి, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా నష్టపోయాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, టైటాన్ లాభాలను చవిచూశాయి. దాదాపు 1673 షేర్లు పుంజుకోవడం, 2296 షేర్లు క్షీణించడం, 158 షేర్లు మారకపోవడం వల్ల మార్కెట్ సెంటిమెంట్ ప్రతికూలంగానే ఉంది. పెరుగుదలఆప్షన్స్ కాంట్రాక్టులపై ాుిని 0.02 శాతం నుండి 0.05 శాతానికి పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆప్షన్ ప్రీమియంలు, ఆప్షన్ల వినియోగంపై ాుిని వరుసగా 0.1 శాతం, 0.125 శాతం నుండి 0.15 శాతానికి పెంచాలని ప్రతిపాదించినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. దీనిపై ఆర్థిక నిపుణులు భిన్నంగా స్పందించారు. ముఖ్యంగా ఎఫ్‌డఓలో ాుి పెరుగుదల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహాలపై, ముఖ్యంగా అధిక ఫ్రీక్వెన్సీ, ఉత్పన్న-కేంద్రీకృత ప్రపంచ నిధులపై స్వల్పంగా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని ఛాయిస్ ఈక్విటీ బ్రోకింగ్‌లో సాంకేతిక పరిశోధన విశ్లేషకుడు ఆకాష్ షా మనీ కంట్రోల్ కథనంలో ఇలా పేర్కొన్నారు. ప్రపంచ రిస్క్-ఆఫ్ సెంటిమెంట్, పెరుగుతున్న ఖూ బాండ్ దిగుబడి, కరెన్సీ ఒత్తిళ్ల మధ్య, ఖీూ×లు ఇప్పటికే జాగ్రత్తగా ఉన్నారు, జనవరి 2026లో రూ. 41,000 కోట్లకు పైగా ఈక్విటీ అవుట్‌ఫ్లోలు సంభవించాయి. ఈ వాతావరణంలో, అధిక ాుి పన్ను అనంతర రాబడిని మరింత తగ్గిస్తుందని, స్వల్పకాలిక మరియు ఉత్పన్న-ఆధారిత విదేశీ పెట్టుబడిదారులకు భారతదేశం సాపేక్షంగా తక్కువ ఆకర్షణీయంగా మారుతుందని షా అన్నారు.

# మళ్లీ తగ్గిన బంగారం ధరలు




బంగారం ధరలు కుప్పకూలుతున్నాయి. గత కొంతకాలం నుంచి ఒక్కసారిగా పతనమవుతున్నాయి. అంతర్జాతీయ పరిస్థితులు, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ అధ్యక్షుడిగా నూతన వ్యక్తిని ట్రంప్ త్వరలో నియమించనున్నారనే వార్తలతో గోల్డ్, సిల్వర్ ధరలు పడిపోతున్నాయి. ఊహించని రీతిలో గోల్డ్ రేట్లు తగ్గుముఖం పడుతున్నాయి. గత వారంలో బంగారం, వెండి ధరలు భారీ స్థాయిలో పెరగ్గా.. ఈ వారంలో దిగజారిపోతున్నాయి. దీంతో గోల్డ్ కొనుగోలు చేయాలనుకునేవారికి ఇది మంచి సమయంగా విశ్లేషకులు చెబుతున్నారు. ఫిబ్రవరి 1న గోల్డ్ తగ్గగా.. సోమవారం కూడా డౌన్ అయ్యాయి. ఫిబ్రవరి 2న దేశంలో గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం. బంగారం రేట్లు ఎలా ఉన్నాయంటే..?-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,60,570 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.1,60,580 వద్ద స్థిరపడింది. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,47,190గా ఉంది. ఆదివారం ఇది రూ.1,47,200 వద్ద స్థిరపడింది-ఇక విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,60,570 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,47,190 వద్ద స్థిరపడింది.-చెన్నైలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,62,540గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,62,550 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,48,990 వద్ద కొనసాగుతోండగా.. నిన్న ఈ ధర రూ.1,49,000గా ఉంది-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,60,570గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,47,190 వద్ద స్థిరపడింది-ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,60,720 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,47,340గా ఉంది. వెండి ధరలు ఇలా..-ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.3,49,900గా ఉంది. నిన్న ఈ ధర రూ.3,50,000 వద్ద స్థిరపడింది-హైదరాబాద్‌లో కేజీ సిల్వర్ రేటు రూ.3,19,900గా ప్రస్తుతం కొనసాగుతోంది. ఆదివారం రూ.3,20,0000 వద్ద స్థిరపడింది. విజయవాడ, విశాఖపట్నంలో ఇవే ధరలు ఉన్నాయి-చెన్నైలో కేజీ వెండి ధర రూ.3,19,900 వద్ద కొనసాగుతోంది-బెంగళూరులో కేజీ సిల్వర్ రేటు రూ.3,49,900 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.3,50,000 వద్ద స్థిరపడింది. కొంతకాలం నుంచి ఆకాశామే హద్దుగా దూసుకెళ్లిన వెండి ధరలు.. ఒక్కసారిగా కుప్పకూలాయి. వెండి కొనాలనుకునే వారికి ఈ తగ్గుదల సంతోషాన్ని ఇచ్చినా.. పెట్టుబడిదారులు మాత్రం తలలు పట్టుకుంటున్నారు. అయితే ప్రస్తుతం వెండి విషయంలో అనుకున్నదే జరుగుతోందా అనిపిస్తోంది. గతంలో వచ్చిన రిపోర్ట్స్ ప్రకారం ఇండస్ట్రియల్ వెండి వాడకం తగ్గింది. అయితే రిటైలర్లు ఎగబడటంతో వచ్చిన ర్యాలీ హైప్ అమెరికా ట్రంప్ నిర్ణయం దెబ్బకు కుప్పకూలింది. మార్కెట్లో అది ఎప్పటికీ కొనసాగదని.. ఇండస్ట్రీ డిమాండ్ లేకుండా వచ్చే డిమాండ్ ఎక్కువ రోజులు నిలవులేదని వెండి పతనం నుంచి అర్థం చేసుకోవచ్చు. అయితే రానున్న రోజుల్లో వెండి ధరలు మరింత తగ్గుతాయా అంటే..? అవును అనే సమాధానామే వినిపిస్తోంది. కాగా ఈ తగ్గుదల వెనుక సోలార్ కంపెనీల నిర్ణయం కూడా కీలకంగా మారింది. అది ఎలాగో ఇప్పుడు చూద్దాం. గతంలో ఒక వాట్ తయారీకి ఒక సెంటుగా ఉన్న వెండి ఖర్చు, ఇప్పుడు 2.7 సెంట్లకు చేరింది. ఈ అదనపు భారం కంపెనీల లాభాలపై ప్రభావం చూపుతోంది. సాధారణంగా ఒక 2 చదరపు మీటర్ల సోలార్ ప్యానెల్‌లో దాదాపు 20 గ్రాముల వెండిని ఉపయోగిస్తారు. విద్యుత్తును సమర్థవంతంగా ప్రవహింపజేయడానికి ఇది అవసరం. కానీ ప్రస్తుతం రేట్లు పెరుగుతున్న తరుణంలో వెండి వాడకాన్ని ఆపేయాలని కంపెనీలు భావిస్తున్నాయి. అదే జరిగితే వెండి ధరకి ఇండస్ట్రీయల్ డిమాండ్ బాగా తగ్గిపోతుంది. అప్పుడు ధరలు మరింత తగ్గుతాయి.

## అదిరిందయ్యా అనిల్ ఈసారి ఆ హీరోతో



అనిల్ రావిపూడి.. వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు ఈ యంగ్ డైరెక్టర్.. ప్రతి సంక్రాంతికి ఓ సినిమా దింపుతున్నాడు. వచ్చిన ప్రతిసారి విజయాన్ని అందుకుంటూ దూసుకుపోతున్నాడు. టాలీవుడ్ లో అపజయం ఎరుగని దర్శకుడిగా రాణిస్తున్న అనిల్ రావిపూడి ఇటీవల చిరంజీవితో మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో భారీ విజయాన్ని అందుకున్నాడు. గత ఏడాది వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకున్న అనిల్ రావిపూడి. ఈ సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు అనిల్. ఈ సినిమా విజయంతో అనిల్ పై ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా పెరిగిపోయాయి.మన శంకర వరప్రసాద్ గారు సినిమా ఇప్పటికే కలెక్షన్స్ కుమ్మేస్తుంది. రూ. 400కోట్లకు పైగా వసూల్ చేసి రికార్డులు క్రియేట్ చేస్తుంది. ఇప్పటికీ సక్సెస్ ఫుల్ గా ఈ సినిమా దూసుకుపోతుంది. త్వరలోనే ఈ సినిమా ఓటీటీలోకి రానుంది. ఇక మన శంకర వరప్రసాద్ సినిమా తర్వాత అనిల్ ఎవరితో సినిమా చేస్తారు అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. వెంకటేష్ తో అనిల్ మరోసారి సినిమా చేస్తున్నారని అంటున్నారు. అలాగే అనిల్ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాజిల్ తో సినిమా చేస్తున్నాడని కూడా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతుంది.దాంతో అనిల్ క్రేజీ హీరోలను లైనప్ చేసి ఈసారి అదిరిపోయే యాక్షన్ థ్రిల్లర్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు షేర్ చేస్తున్నారు నెటిజన్స్. ఇదెక్కడి కాంబోరా దేవుడా..! అంటూ నెటిజన్స్ అనిల్ నెక్ట్ సినిమా పై పోస్ట్ లు షేర్ చేస్తున్నారు. ఈ వార్తల్లో నిజమెంత అన్నది తెలియదు కానీ.. నెట్టింట మాత్రం అభిమానులు రచ్చ రచ్చ చేస్తున్నారు. దీని పై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది సంక్రాంతికి కొత్త సినిమాతో వస్తాను అని అనిల్ ఇప్పటికే చెప్పారు.

## ఆయన చనిపోయినప్పుడు నేను నాలుగురోజులు మనిషిని కాలేకపోయా.



విలన్ గా, కామెడీ విలన్ గా, హీరోగా, సహాయక నటుడిగా ఎన్నో విభిన్నమైన పాత్రలు చేసి ప్రేక్షకులను మెప్పించాడు నటుడు. ఇక ఇప్పుడు శివాజీ రాజా హీరో, హీరోయిన్స్ కు తండ్రిగా నటిస్తూ మెప్పిస్తున్నారు. అలాగే పలు ఇంటర్వ్యూలో పాల్గొంటున్నారు ఆయన.. గతంలో శివాజీ రాజా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. దివంగత ప్రముఖ నటుడు మరియు దర్శకుడు రంగనాథ్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయనతో తన ప్రయాణాన్ని పంచుకున్నారు. రంగనాథ్ గారు తనను ఎంతగానో ఆదరించేవారని, నా యాంబిషన్ ఏంటంటే నేను శివాజీరాజాని హీరోగా పెట్టి సినిమా తీయాలి. రెండో సినిమా కూడా అతనితోనే తీయాలి అని రంగనాథ్ గారు అనేక ఇంటర్వ్యూలలో చెప్పేవారని శివాజీరాజా గుర్తు చేసుకున్నారు.ఈ మాటలు విన్నప్పుడు తాను ఆశ్చర్యపోయానని, ఎంతో గొప్ప నటుడైన రంగనాథ్ తన గురించి ఇలా అనడం తనను షాక్‌కు గురిచేసిందని శివాజీరాజా తెలిపారు. రంగనాథ్ వ్యక్తిగత జీవితంలోని కొన్ని సంఘటనలను కూడా శివాజీరాజా వివరించారు. ఆయన తన భార్యను ఎంతగానో ప్రేమించారని, ఆమె అనారోగ్యానికి గురైనప్పుడు రంగనాథ్ ఆమెను అద్భుతంగా చూసుకున్నారని, వీల్ చైర్‌లో ఉన్న ఆమెకు అందించిన సేవ ఎవరూ చేయలేనిదని కొనియాడారు. అయితే, రంగనాథ్ ఆత్మహత్య చేసుకోవడం తనను తీవ్రంగా కలచివేసిందని శివాజీరాజా ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఉదయకిరణ్ ఆత్మహత్య చేసుకున్నప్పుడు, రంగనాథ్ ఒక ఇంటర్వ్యూలో "ఉదయకిరణ్ సూసైడ్ చేసుకోబోయే ముందు నాకు ఫోన్ చేస్తుంటే నేను సూసైడ్ చేసుకోవటం తప్పు, చేసుకోవద్దు అని అతన్ని మార్చేవాడిని" అని చెప్పారని, అలాంటి వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం వెనుక ఎలాంటి బాధ ఉందో అర్థం కాలేదని శివాజీరాజా అన్నారు. రంగనాథ్ మరణం తర్వాత నాలుగు-ఐదు రోజుల పాటు తాను మనిషిని కాలేకపోయానని అన్నారు. చిరంజీవి గారికి కూడా రంగనాథ్ అంటే చాలా ఇష్టమని, సింగపూర్‌లో సినిమా చేసినప్పుడు వారిద్దరూ రూమ్‌మేట్స్ అని శివాజీరాజా పేర్కొన్నారు. రంగనాథ్ అంతులేని ఆప్యాయత, ఆయన జీవితంలోని సంఘటనలు, తనతో ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని శివాజీరాజా ఈ ఇంటర్వ్యూలో వివరించారు.



## బ్లాక్ డ్రెస్‌లో రకుల్ గ్లామర్‌తో చంపేస్తుందిగా

అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే బ్లాక్ డ్రెస్‌తో తన క్యూట్ నెస్‌తో అందరి మనసు దోచేస్తోంది.ఒకప్పుడు వరస సినిమాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్న ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది. నిత్యం గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ తన అందం, అభినయంతో నెట్టింట సందడి చేస్తుంది.ఒకప్పుడు వరస సినిమాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్న ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది. నిత్యం గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ తన అందం, అభినయంతో నెట్టింట సందడి చేస్తుంది.ఈ చిన్నది వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది తర్వాత వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసి, టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది.ఈ చిన్నది వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది తర్వాత వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసి, టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటిందిటాలీవుడ్ లో స్టార్ హీరోల అందరి సరసన నటించి మెప్పించిది. ఇక కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉండగానే ఈ బ్యూటీ బాలీవుడ్ చక్కేసిది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్‌లో సినిమాలు, వెబ్ సీరీస్‌లు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. టాలీవుడ్ లో స్టార్ హీరోల అందరి సరసన నటించి మెప్పించిది. ఇక కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉండగానే ఈ బ్యూటీ బాలీవుడ్ చక్కేసిది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్‌లో సినిమాలు, వెబ్ సీరీస్‌లు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది.బాలీవుడ్ నిర్మాతను వివాహం చేసుకున్న తర్వాత ఈ చిన్నదానికి అవకాశాలు చాలా వరకు తగ్గాయి. దీంతో వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుంటూ, బిజినెస్‌లు చూస్తూ గడిపేస్తుంది.బాలీవుడ్ నిర్మాతను వివాహం చేసుకున్న తర్వాత ఈ చిన్నదానికి అవకాశాలు చాలా వరకు తగ్గాయి. దీంతో వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుంటూ, బిజినెస్‌లు చూస్తూ గడిపేస్తుంది.ఇక ఏమాత్రం సమయం దొరికినా సరే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ డ్రెస్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి అభిమానుల మనసు దోచేసుకుంటున్నాయి.క ఏమాత్రం సమయం దొరికినా సరే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ డ్రెస్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి అభిమానుల మనసు దోచేసుకుంటున్నాయి.

## సరికొత్త కథతో రానున్న నవీన్ చంద్ర హనీ ట్రైలర్ అదిరిపోయిందిగా



నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో కరుణ కుమార్ రచన, దర్శకత్వం వహించిన సైకలాజికల్ హారర్ మూవీ హనీ. ఓవా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది. సైకాలజికల్ డెప్త్, సోషల్ రిలవెన్స్, హారర్ అంశాలతో రూపొందిన 'హనీ' ఫిబ్రవరి 6న థియేటర్ లో రిలీజ్ అవుతుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు.ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. ట్రైలర్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ఫిలిం మేకింగ్ ప్రాసెస్ నేను చాలా ఎంజాయ్ చేశాను. ఇది మౌత్ టాక్ తో నిలబడే సినిమా. మాకు ఉన్న బడ్జెట్లో థియేటర్స్ కి తీసుకొచ్చి ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని నేను ఎప్పుడు ప్రయత్నం చేస్తూనే ఉన్నాను. ఫిబ్రవరి 6న దయచేసి ఒకసారి థియేటర్ కి రండి. ఇది థియేటర్ కి చాలా బాగుంటుంది. దివి చాలా అద్భుతమైన నటి. తను తప్పకుండా పెద్ద స్టార్ అవుతుంది. దివ్య కూడా చాలా చక్కగా నటించింది. ఈ సినిమా వెంటాడుతూనే ఉంటుంది. ఇది ఆలోచన రేకెత్తించే సినిమా. డివోపి మ్యూజిక్ డైరెక్టర్ అద్భుతమైన వర్క్ ఇచ్చారు. ఇందులో ఉన్న పాప కూడా చాలా చక్కగా నటించింది. మట్కా సినిమా సమయంలో కరుణ కుమార్ గారితో చాలా దగ్గర ఆయను. ఈ కథకు ఆయన నన్ను ఎంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆయన నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నేను నిలబెట్టుకున్నానని అనుకుంటున్నాను అని అన్నారు.అలాగే ఈ సమాజంలో ఆశ కోసం ప్రజలు ఏవేవో చేస్తున్నారు. ఇందులో ఒక డార్క్ సొసైటీని చూపించాము. ఈ కథ విన్న తర్వాత నేను చాలా జాగ్రత్తగా ఉన్నాను. మానసికంగా బలహీనంగా ఉన్నప్పుడే ఇలాంటి వాటికి మనం విక్టిమ్ అవుతాం. ఆనంద్ క్యారెక్టర్ ని క్రియేట్ చేసిన కరుణ కుమార్ గారికి థాంక్యూ సో మచ్. మీరు ఈ సినిమాని ఆదరిస్తే ఇలాంటి కథలు మరిన్ని వస్తాయి. ఈ సినిమా చేసిన్నప్పుడు చాలా మ్యాడ్ నెస్ లో ఉన్నాను. చాలా ఇంటెన్సిటీ ఉన్న క్యారెక్టర్ ఇది. ఈ సినిమా షూటింగ్లో ఒక సంఘటన జరిగింది. ఈ క్యారెక్టర్ ప్రభావం వల్ల ఒక వ్యక్తితో నేను దురుసుగా ప్రవర్తించాను. అయితే అది నేను కాదు. ఆ క్యారెక్టర్ అలా ప్రవర్తించింది. తప్పకుండా ఫిబ్రవరి 6న ఈ సినిమాని అందరూ లో చూడాలని కోరుకుంటున్నాను అని చెప్పుకొచ్చారు నవీన్ చంద్ర.



## పెళ్లాన్ని అడిగినట్టే అడిగారు శ్రీలీల అంతమాట అనేసిందేంటీ

టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పెళ్లి సందడి సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసిన ఆమె.. ధమాకా మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అందం, అభినయంతోపాటు ఎనర్జిటిక్ డ్యాన్స్ తో ఆకట్టుకుంది. దీంతో తెలుగులో వరుస అవకాశాలు అందిపుచ్చుకుంది. ఓవైపు స్టార్ హీరోలకు జోడిగా నటిస్తూనే.. మరోవైపు కుర్రహీరోలస సరసన నటించింది. అయితే కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలు తెలుగులో ఫ్లాప్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అయితే వరుసగా ఫ్లాపులు వస్తున్నప్పటికీ శ్రీలీల డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ఇటీవలే పరాశక్తి సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. సంక్రాంతికి విడుదలైన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఇప్పుడు ధనుష్ సరసన మరో ఛాన్స్ కొట్టేసింది శ్రీలీల. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన ఓ క్రేజీ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది. అందులో కాలేజీ కుర్రాళ్లతో కలిసి సందడి చేసింది శ్రీలీల.పల్నాడు జిల్లాలోని నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీలో ఇటీవల జూబిలేషన్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. అక్కడు విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేసింది. అలాగే తన స్పీచ్ తో ఆకట్టుకుంది. కాలేజ్ ఫెస్టులో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపింది. ఒంగోలు తన అమ్మమ్మ, తాతయ్యల ఊరు అని తెలిపింది. మిమ్మల్ని చూసిన జోష్ లో అరిచి అరిచి గొంతు పోయిందని చెప్పింది. ఈ క్రమంలోనే శ్రీలీల డ్యాన్స్ చేయాలంటూ స్టేజ్ దగ్గరున్న కుర్రాళ్ల గట్టిగా అరిచారు.డ్యాన్స్ చెయ్ అంటూ అబ్బాయిలు అరవడంతో శ్రీలీల స్పందిస్తూ.. "నిజంగా పెళ్లాన్ని అడిగినట్లు అడిగారు. డ్యాన్స్ చేద్దాం కమాన్" అంటూ మాట్లాడింది శ్రీలీల. ప్రస్తుతం ఇందుకు

## నేచురల్ స్టార్‌పై కన్నేసిన క్రేజీ డైరెక్టర్






ఒక చిన్న సినిమాగా విడుదలై.. బాక్సాఫీస్ వద్ద ఊహించని సంచలనం సృష్టించిన 'టూరిస్ట్ ఫ్యామిలీ' గురించి మనందరికీ తెలిసిందే. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకులను కట్టిపడేసిన ఆ సినిమాతో ఒక కొత్త దర్శకుడు ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించారు. సున్నితమైన భావోద్వేగాలను వెండితెరపై ఆవిష్కరించడంలో ఆయన తనదైన ముద్ర వేశారు. అయితే ఇప్పుడు ఆ టాలెంటెడ్ డైరెక్టర్ కేవలం మెగాఫోన్ పట్టుకోవడమే కాకుండా, స్వయంగా హీరోగా మారి ప్రేక్షకులను పలకరించబోతున్నారు. తన సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆయన తెలుగు సినిమాలపై తనకున్న మక్కువను చాటుకున్నారు. ఒకవేళ తనకు అవకాశం వస్తే టాలీవుడ్‌లో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న ఆ స్టార్ హీరోతో సినిమా చేస్తానని మనసులో మాట బయటపెట్టారు. ఆ హీరో కూడా కొత్త ప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. ఇంతకీ ఆ క్రేజీ డైరెక్టర్ ఎవరు?టూరిస్ట్ ఫ్యామిలీ సక్సెస్.ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'టూరిస్ట్ ఫ్యామిలీ' ఎలాంటి విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమా ద్వారా దర్శకుడు అభిషన్ ఇండస్ట్రీలో ఒక్కసారిగా హాట్ టాపిక్ అయ్యారు. సాదాసీదా కథను కూడా హృద్యంగా మలచడంలో ఆయన సక్సెస్ అయ్యారు. ఇప్పుడు దర్శకుడిగానే కాకుండా వెండితెరపై హీరోగా కూడా సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. అభిషన్, అనస్వర రాజన్ జంటగా నటించిన 'విత్ లవ్' సినిమా ఫిబ్రవరి 6వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోందినానితో సినిమా.తాజాగా 'విత్ లవ్' సినిమా తెలుగు ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ఆసక్తికరమైన ప్రశ్నలకు అభిషన్ బదులిచ్చారు. ఇప్పటివరకు తమిళ సినిమాలు చేసినప్పటికీ, తన సినిమాలకు తెలుగులో లభిస్తున్న ఆదరణ చూసి ఆయన ముగ్ధులయ్యా ఈ సినిమా ద్వారా దర్శకుడు అభిషన్ ఇండస్ట్రీలో ఒక్కసారిగా హాట్ టాపిక్ అయ్యారు. సాదాసీదా కథను కూడా హృద్యంగా మలచడంలో ఆయన సక్సెస్ అయ్యారు. ఇప్పుడు దర్శకుడిగానే కాకుండా వెండితెరపై హీరోగా కూడా సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. అభిషన్, అనస్వర రాజన్ జంటగా నటించిన 'విత్ లవ్' సినిమా ఫిబ్రవరి 6వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోందినానితో సినిమా.తాజాగా 'విత్ లవ్' సినిమా తెలుగు ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ఆసక్తికరమైన ప్రశ్నలకు అభిషన్ బదులిచ్చారు. ఇప్పటివరకు తమిళ సినిమాలు చేసినప్పటికీ, తన సినిమాలకు తెలుగులో లభిస్తున్న ఆదరణ చూసి ఆయన ముగ్ధులయ్యారు. ఒకవేళ తెలుగులో స్ట్రెయిట్ సినిమా చేసే అవకాశం వస్తే ఏ హీరోను ఎంచుకుంటారు? అనే ప్రశ్నకు అభిషన్ తడుముకోకుండా నేచురల్ స్టార్ నాని పేరు చెప్పారు.రు. ఒకవేళ తెలుగులో స్ట్రెయిట్ సినిమా చేసే అవకాశం వస్తే ఏ హీరోను ఎంచుకుంటారు? అనే ప్రశ్నకు అభిషన్ తడుముకోకుండా నేచురల్ స్టార్ నాని పేరు చెప్పారు. నానితో సినిమా చేయాలని తాను ఎప్పటి నుంచో కోరుకుంటున్నానని ఆయన మనసులో మాట బయటపెట్టారు.అభిషన్ వ్యాఖ్యలతో నాని అభిమానులు ఒక్కసారిగా ఖుషీ అవుతున్నారు. ఎందుకంటే నాని అంటేనే వైవిధ్యమైన కథలకు కేరాఫ్ అడ్రస్. కొత్త దర్శకులను ప్రోత్సహించడంలో నాని ఎప్పుడూ ముందుంటారు. ఇప్పటికే ఎంతోమంది టాలెంటెడ్ మేకర్స్‌ను ఇండస్ట్రీకి పరిచయం చేసిన నాని, ఇప్పుడు అభిషన్ లాంటి ఒక సక్సెస్ ఫుల్ డైరెక్టర్‌కు అవకాశం ఇస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ వీరిద్దరి కాంబినేషన్ సెట్ అయితే కచ్చితంగా బాక్సాఫీస్ వద్ద మరో మ్యాజిక్ రిపీట్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అభిషన్ వంటి యువ దర్శకులు నాని లాంటి స్టార్ హీరోలతో పనిచేయాలని కోరుకోవడం టాలీవుడ్‌లో వస్తున్న ఆరోగ్యకరమైన మార్పులకు నిదర్శనం. 'టూరిస్ట్ ఫ్యామిలీ' లాంటి క్లాసిక్ అందించిన అభిషన్, నాని కోసం ఎలాంటి కథను సిద్ధం చేస్తారో చూడాలి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794